News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :18 | ఖమ్మం | శనివారం, మార్చి 8, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

### రేవంత్ సర్కార్ కొత్త వ్యూహం..

## నిధులు రాబట్టేందుకు కేంద్రంపై ఒత్తిడి



- తెలంగాణ సర్కారు సరికొత్త వ్యూహం
- మార్చి 8న ప్రజాభవన్ లో ఆల్ పార్టీ మీటింగ్
- కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డికి ఆహ్వానం
- స్వయంగా ఫోన్ చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- హాజరు కానున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నిధుల కోసం ఒత్తిడి పెంచడంతో పాటు ప్రతిపక్షాల విమర్శలకు కళ్లెం
- ఇలా మునుపెన్నడూ ఆల్ పార్టీ మీటింగ్ పెట్టని కేసీఆర్

హైదరాబాద్: రాష్ట్రాభివృద్ధికి నిధులు రాబట్టడంతోపాటు ప్రతిపక్షాల విమర్శలకు కళ్లెం వేసేందుకు సర్కారు సరికొత్త వ్యూహాన్ని ఎంచుకుంది. ఇందులో భాగంగా రేపు ప్రజాభవన్ లో ఆల్ పార్టీ మీటింగ్ నిర్వహిస్తోంది. ఈ సమావేశానికి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్ని పార్టీల ముఖ్యనేతలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి రావాల్సిందిగా కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డిలకు ఫోన్ చేసి ప్రత్యేకంగా ఆహ్వానించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరవుతున్నారు. కేంద్రం వద్ద పెండింగ్ లో ఉన్న అంశాలపైనే ఈ మీటింగ్ లో ప్రధానంగా చర్చించను న్నారు. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

# నరకానికి నకలుగ నార్కెట్ పల్లి హైవే...

- వాహనాల రూపంలో ఎన్నాళ్లు మా ప్రాణాలు పణంగా పెట్టాలి
- మా ఊరిని పట్టించుకునే నాయకుడే లేడా
- అధికారులను ప్రశ్నిస్తున్న వేములపల్లి ప్రజలు

సీకే న్యూస్ ప్రతినిధి వేములపల్లి ఎంతమంది ఇంకా...ఎంతమంది మా ఊరి ప్రజలు రోడ్డు ప్రమాదంలో చనిపోవాలి అని నార్కట్ పల్లి-అద్దంకి రహదారి విస్తరించి ఉన్న ఆ ఊరు దీనంగ చూస్తున్నది.వేసిన రోడ్డు సరిగ్గా లేక,వేగంగ వచ్చే వాహనాన్ని నియంత్రించే రక్షణలు ఏర్పాటు చేయకపోవడం,ప్రమాదం నుండి తప్పించుకోవడానికి అనుగుణంగ సర్వీసు రోడ్డు వెయ్యకపోగ పదుల సంఖ్యలో ఊరిలోని అమాయక ప్రజల ప్రాణాలు పోతున్న కానీ నల్గొండ జిల్లా వేములపల్లి గ్రామ ప్రజలు నిస్సహాయత స్థితిలో ఉండిపోయారు.20రోజుల వ్యవధిలోనే తన గ్రామానికి చెందినటువంటి కుటుంబ పోషణ కోసం కల్లు గీసుకుని బ్రతుకుతున్నటువంటి పుట్టల రాములు,తన వృద్ధాప్య పెన్షన్ డబ్బుల కోసం వెళ్లి వస్తున్నటువంటి పుట్టల జానయ్య వేగంగ వచ్చినటువంటి కార్లు ఢీకొనడంతో చనిపోవడం జరిగిందని వాపోయారు.



వీరొక్కరే కాదని తన వ్యవసాయ పనులు ముగించుకొని రోడ్డు దాటుతుండగా చల్లబట్ల లక్ష్మారెడ్డి,తన పాడి గేదెలను మేపుకొని ఇంటికి తిరిగి వస్తుండగా దైద లక్షమ్మ,తన ఇంటికి చేరుకోవడానికి వెళుతున్న దైద మల్లయ్య,తన మామ చనిపోవడంతో ఐదు రోజుల కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చి అడవిదేవులపల్లి గ్రామానికి చెందిన కలకొండ అంజి,వెన్న మధు రెడ్డి, తిమ్మారెడ్డి గూడానికి చెందిన కుక్కముడి బిక్షం, ఎన్ఎస్పి క్యాంపుకు చెందినటువంటి కళావతి ఇదే గ్రామానికి చెందిన గుండెబోయిన లక్ష్మయ్య తల్లితండ్రులు ఇద్దరు కూడా రోడ్డు ప్రమాదంలోనే చనిపోయరని ఇలా ఎంతోమంది నడి రోడ్డు మీద జీవి విడవడం జరిగిందని అన్నారు. బడికి పోయే తమ పిల్లలు రోడ్డు మీద బడికి పోయి వచ్చే వరకు గుండెలలో భయం వేస్తుందని తల్లి తండ్రులు అంటున్నారు.గత పది సంవత్సరాల క్రితం రాష్ట్రీయ రహదారిని నార్కట్ పల్లి నుండి అద్దంకి వరకు విస్తరించారు.అప్పటి రోడ్డు విస్తరణ అధికారులు ప్రతి ఊరిలో ఫ్లైఓవర్ నిర్మాణానికి పూనుకున్నా కానీ స్థానికంగా ఉన్నటువంటి కొంతమంది వ్యాపార మరియు రాజకీయ పలుకుబడి ఉన్నటువంటి వారు వేములపల్లి మీదుగ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని అడ్డుకున్నారని కొంతమంది స్థానికులు వాపోతున్నారు ఫ్లైఓవర్ నిర్మాణం నిర్మించకపోగా కనీసం స్థానిక ప్రజలు నడవడానికి కూడా సర్వీస్ రోడ్డు విస్తరించకపోవడంతో అనేకమంది అమాయక ప్రజలు వాహనాల రూపంలో యమపాశం లాగా వచ్చి తమ కుటుంబ సభ్యుల ప్రాణాలను అరించకపోయాయి అని గోడు వెళ్ళబోసుకుంటున్నారు.రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు అధికారం కొనసాగించిన కనీసం స్థానికంగా ఉండే అప్పటి ఎమ్మెల్యే రాజకీయ నాయకులు సర్వీస్ రోడ్డు నిర్మాణానికి ఏ ఒక్కరు కృషి చేయలేదని ఇప్పుడయినా కనీసం ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వంలో నల్గొండ జిల్లాకు సంబంధించినటువంటి నాయకుడే మంత్రి వర్గంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రిగ ఉండడంతో స్థానిక ఎమ్మెల్యే మరియు నాయకులు చొరవ తీసుకొని సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తయ్యేటట్లు చూడాలని స్థానికులు కోరుతున్నారు

## నాగార్జున యూనివర్సిటీ బీఎడ్ ప్రశ్నాపత్రం లీక్

- నాగార్జున వర్సిటీ పరిధిలో బీఎడ్ మొదటి సెమిస్టర్ పరీక్షలు
- నిన్న మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్ పరీక్ష
- పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ లీక్


వివరాలు 2లో..




## తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

- తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీ.. ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూ శర్మ
- బదిలీ అయినవారిలో అడిషనల్ డీజీ, ఐజీపీ, డీఐజీలు
- 14 మంది ఎస్పీలకు స్థానచలనం
- ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు స్థానచలనం

వివరాలు 2లో..




### బకాయిల కోసం సచివాలయం

## చుట్టూ తిరగొద్దు

### ఉద్యోగుల జేఏసీతో భట్టి విక్రమార్క

- ఉద్యోగుల జేఏసీతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమావేశం
- తమ డిమాండ్లను భట్టి ముందుంచిన ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులు
- రూ.8 వేల కోట్ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని భట్టి హామీ
- ఏప్రిల్ నుంచి నెలకు రూ.600 కోట్లు చెల్లిస్తామని వెల్లడి



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేడు ఉద్యోగుల జేఏసీతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు పలు డిమాండ్లను వినిపించారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్ డీఏలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ... పెండింగ్ బిల్లుల కోసం సచివాలయం చుట్టూ తిరగొద్దని

వివరాలు 2లో..

## దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్

- ఇండియా టుడే సదుస్సులో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- దక్షిణాదిలో బీజేపీకి తగిన ప్రాతినిధ్యం లేదని వెల్లడి
- ఏ ఒక్క దక్షిణాది రాష్ట్రంలోనూ అధికారంలో లేదని వివరణ
- ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని వ్యాఖ్యలు




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) అంశంపై స్పందించారు. దక్షిణ భారతదేశంలో బీజేపీ ప్రాతినిధ్యం అంతంతమాత్రమేనని, ఇటీవలి ఎన్నికల్లో బీజేపీకి దక్షిణాదిన వచ్చింది 29 ఎంపీ స్థానాలేనని అన్నారు. దక్షిణాదిన ఒక్క రాష్ట్రంలోనూ బీజేపీకి అధికారం లేదని, ఏపీలో కేవలం జూనియర్ భాగస్వామిగానే ఉందని తెలిపారు. అందుకే బీజేపీ ప్రతీకారం తీర్చుకోవాలని భావిస్తోందని...

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే

- జనసేన కండువా కప్పుకున్న పిఠాపురం మాజీ ఎమ్మెల్యే దొరబాబు
- దొరబాబుకు సాదర స్వాగతం పలికిన పవన్ కల్యాణ్
- జనసేనలోకి వచ్చిన పిఠాపురం నియోజకవర్గ ఇతర వైసీపీ నేతలు



పిఠాపురం వైసీపీ మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు నేడు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. పెండెం దొరబాబుకు పవన్ కల్యాణ్ జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో జనసేన రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్

వివరాలు 2లో..

## టీచర్ల బదిలీలకు చట్టం తీసుకొస్తాం

- అసెంబ్లీలో వెల్లడించిన విద్యాశాఖ మంత్రి
- సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని వివరణ
- విద్యావ్యవస్థలో టీచర్లది ప్రధాన పాత్ర అని ప్రశంసలు

వివరాలు 2లో..



## నామినేషన్ వేసిన నాగబాబు... వెంట నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్

- ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఏపీ అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందించిన నాగబాబు
- నాగబాబు నామినేషన్ ను బలపరిచిన నారా లోకేశ్

వివరాలు 2లో..



### రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో

## ఇదొక ఒక మైలురాయి

- టాటా పవర్ అనుబంధ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం
- నారా లోకేశ్ సమక్షంలో ఎంవోయూ
- రెన్యూవబుల్ ఇంధన లక్ష్యాల దిశగా ఇది కీలక ముందడుగు అన్న లోకేశ్

టాటా పవర్ అనుబంధ సంస్థ టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్, ఏపీ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఏపీ విద్య, ఐటీ,

వివరాలు 2లో..




## పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి?

- ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శ
- డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించారని ఆగ్రహం
- కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందన్న బండి సంజయ్

వివరాలు 2లో..



# జగన్ బాటలో కేసీఆర్.. ఒక్కరోజే అసెంబ్లీకి..?

హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జగన్ తరహాలో ఫార్ములాను అవలంబిస్తారనే చర్చ సాగుతోంది. అనర్హత వేటు నుంచి తప్పించుకోవాలంటే కనీసం 60 పని దినాల్లో ఒక్క రోజైనా సభకు హాజరుకావాలనే నిబంధన ఉంది. జగన్ తరహాలో ఆయన కూడా బడ్జెట్ ప్రవేశపెట్టిన ఒక్క రోజే అసెంబ్లీకి హాజరు కావాలని భావిస్తున్నారని తెలుస్తోంది. గత ఏడాది కూడా బడ్జెట్ ప్రవేశపెట్టిన రోజు వచ్చి కాసేపు ఉండి.. వెంటనే బయటికి వచ్చి మీడియా పాయింట్ వద్ద బడ్జెట్ గురించి నాలుగు మాటలు మాట్లాడి వెళ్లిపోయారు.
ప్రస్తుతం కూడా బడ్జెట్ సెషన్?కు హాజరై వెళ్లిపోతారని తెలుస్తోంది. ఇటీవలే పాస్ పోర్టును మార్చుకున్న కేసీఆర్ దంపతులు త్వరలోనే విదేశాలకు వెళ్లే యోచనలో ఉన్నారనే ప్రచారం సాగుతోంది. కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కాకపోవడాన్ని అధికార కాంగ్రెస్ చాలా రోజులుగా తప్పు పడుతూ వస్తోంది. ముఖ్యమంత్రి సహా మంత్రులంతా విమర్శలు చేస్తున్నారు. కేసీఆర్ అపారమైన అనుభవంతో తమకు మార్గనిర్దేశనం చేయాలంటూ సీఎం రేవంత్ పలుమార్లు అసెంబ్లీ వేదికగానే పేర్కొన్నారు. అయినా కేసీఆర్ అసెంబ్లీలో అడుగు పెట్టలేదు.

**ఎమ్మెల్సీ పదవి ఎవరికి..?**

ఈ నెల 12 నుంచి అసెంబ్లీలో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇవాళ ఎర్రవల్లి ఫాంహౌస్?లో ముఖ్యనేతలతో భేటీ అయ్యారు గులాబీ బాస్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికలు, గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై ఆయన చర్చిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ నెల 10వ తేదీ వరకు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ నామినేషన్లకు గడువు ఉండటంతోనే ఈ మీటింగ్ ఏర్పాటు చేశారని సమాచారం. పార్టీ ఎమ్మెల్యేల సంఖ్యాబలం ప్రకారం బీఆర్ఎస్?కు ఒక్క ఎమ్మెల్సీ వస్తుంది. పాత వారికి రెన్యూవల్ చేస్తారా..? లేక కొత్త వారికి ఇస్తారా..? అనే సస్పెన్స్ కొనసాగుతుంది.

**ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారు: కేసీఆర్**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు ఎర్రవెల్లి ఫాంహౌస్ లో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. వారికి భవిష్యత్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఇవాళ కష్టాల్లో ఉన్నారని, కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోయి గోసపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం ఏంటో ప్రజలకు అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్... తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ అస్తిత్వ పార్టీ అని స్పష్టం చేశారు. నేడు బీఆర్ఎస్ తోనే తమకు రక్షణ అని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు.
ఇక, ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పార్టీ పుట్టి పాతికేళ్లు కావొస్తుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లాలో లక్ష మందితో సభ నిర్వహిద్దామని అన్నారు. త్వరలోనే సభా వేదిక స్థలాన్ని నిర్ణయిస్తామని చెప్పారు. కాగా, బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో యావత్ తెలంగాణ సమాజానికి భాగస్వామ్యం ఉందని కేసీఆర్ అన్నారు. వరంగల్ సభ అనంతరం పార్టీని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేసి, కొత్త కమిటీలను నియమిస్తామని వివరించారు. పార్టీలో యువత, మహిళల ప్రాతినిధ్యం పెంచుతామని పేర్కొన్నారు.

# రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయి

- మొదటి పేజి తరువాయి

ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ సమక్షంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ, ఏపీ ప్రభుత్వ ప్రతినిధులు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇది రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలను ముందుకు తీసుకెళ్లడంలో కీలకమైన అడుగు.
ఈ ఒప్పందం ప్రకారం టాటా పవర్ రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ (%ూా=జూా%), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా 7 గిగావాట్ల (7 వేల మెగావాట్లు) పునరుత్పాదక ఇంధన (%=జు%) అభివృద్ధి అవకాశాలను అన్వేషిస్తాయి. ఇందులో భాగంగా సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులు రాష్ట్రానికి రానున్నాయి.
ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ... రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో ఇదొక ఒక మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాష్ట్రంలో రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు, 160 గిగావాట్ల పునరుత్పాదక శక్తి సామర్థ్యంతో రెన్యూవబుల్ ప్రాజెక్టులు ఏర్పాటు కావాలన్నది ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు. "ఆంధ్రప్రదేశ్ లో రెన్యూవబుల్ ఎనర్జీ రంగాన్ని ముందుకు తీసుకెళ్లడంలో టాటా రెన్యూవబుల్ ఎనర్జీ లిమిటెడ్ భాగస్వామ్యం కావడాన్ని స్వాగతిస్తున్నాం. టాటా గ్రూప్, ఏపీ ప్రభుత్వం నడుమ దీర్ఘకాలిక సంబంధాన్ని ఈ ఒప్పందం బలోపేతం చేస్తుంది. పెట్టుబడులు, నూతన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా రాష్ట్రానికి దీర్ఘకాలిక ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలకు ఎంవోయూ దోహదపడుతుంది. క్లీన్ ఎనర్జీ విస్తరణను వేగవంతం చేయాలన్నదే మా లక్ష్యం. రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో క్లీన్ ఎనర్జీ రంగంలో రూ .10 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 7.5 లక్షల ఉద్యోగాలు లభిస్తాయి" అని వివరించారు.

# టీచర్ల బదిలీలకు చట్టం తీసుకొస్తాం

ఆంధ్రప్రదేశ్ లో ప్రభుత్వ ఉపాధ్యాయుల బదిలీల్లో పారదర్శకత ఉండేలా చర్యలు చేపడుతున్నామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అసెంబ్లీలో వెల్లడించారు. టీచర్ల సీనియారిటీ జాబితా ప్రకటిస్తామని, బదిలీలకు ప్రత్యేక చట్టం తీసుకొస్తామని మంత్రి తెలిపారు. విద్యావ్యవస్థలో టీచర్లది ప్రధాన పాత్ర అని ప్రశంసలు కురిపించారు. వారిపై భారం మోపితే విద్యార్థులకు సరిగా పాఠాలు చెప్పలేరని అన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంపై మంత్రి లోకేశ్ విమర్శలు గుప్పించారు. ఐబీ స్కూళ్లు ఏర్పాటు చేస్తామని ప్రగల్భాలు పలికిందని గత వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు. స్కూళ్ల ఏర్పాటుకు సంబంధించి నివేదిక కోసమే రూ.5 కోట్లు ఖర్చుచేసిందని ఫైర్ అయ్యారు. ఈమేరకు బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రసంగించారు. డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తే చాలు కేసులు పడేవని, దీంతో ఆ నోటిఫికేషన్ ఎటూ తేలేది కాదని అన్నారు. ఈ క్రమంలో లోటుపాట్లను సరిచేసి, ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేకుండా త్వరలో డీఎస్సీ నోటిఫికేషన్
విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విషయంపై ఉపాధ్యాయ సంఘాలతో సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి వివరించారు. జీవో నెం.117ను రద్దు చేసి ప్రత్యామ్నాయ జీవో తీసుకొస్తామని మంత్రి నారా లోకేశ్ చెప్పారు.

# నాగం జనార్ధన్ రెడ్డి పిటిషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ వాయిదా

- మొదటి పేజి తరువాయి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో అక్రమాలు చోటుచేసుకున్నాయని, స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఈరోజు సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను మే 13 నుంచి ప్రారంభమయ్యే వారానికి వాయిదా వేసింది.నాగం జనార్దన్ రెడ్డి పిటిషన్ నేపథ్యంలో బీహెచ్ఈఎల్ గత ఏడాది డిసెంబర్‌లో అఫిడవిట్ దాఖలు చేసింది. ఎత్తిపోతల పథకానికి సంబంధించి సరఫరా చేసిన యంత్రాలు, తమకు వచ్చిన బిల్లుల వివరాలను అఫిడవిట్‌లో పేర్కొంది.
బీహెచ్ఈఎల్ దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొన్న వివరాలు తాము చేసిన ఆరోపణలను నిజం చేస్తున్నాయని నాగం జనార్దన్ రెడ్డి తరఫు న్యాయవాది ప్రశాంత్ భూషణ్ కోర్టుకు తెలిపారు. ప్రభుత్వ టెండర్‌లో మూడో వంతు కూడా బీహెచ్ఈఎల్‌కు చెల్లించలేదని అఫిడవిట్‌లో చెప్పిన అంశాలు వెల్లడిస్తున్నాయని కోర్టుకు తెలిపారు.బీహెచ్ఈఎల్ దాఖలు చేసిన అఫిడవిట్, దానికి నాగం జనార్దన్ రెడ్డి ఫైల్ చేసిన రిజాయిండర్‌లను పరిగణనలోకి తీసుకుంటున్నట్లు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు. పూర్తి వాదనలు విన్న అనంతరం నిర్ణయం తీసుకుంటామని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

# అంతా అనుమానాస్పదం

అమరావతి: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో దర్యాప్తు పూర్తికాకముందే కీలక సాక్షులు ఒక్కొక్కరుగా, అనుమానాస్పద రీతిలో మరణించడంపై ప్రభుత్వం సీరియస్‌గా దృష్టిసారించింది. దీనిపై ఇప్పటికే ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది. మరణించిన ఆరుగురు సాక్షులకు అంత తీవ్రమైన అనారోగ్య సమస్యలు లేకపోయినా, వారంతా అనారోగ్యంతోనే చనిపోయారని చెబుతుండటంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ప్రభుత్వం ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తోంది. ఆ కేసులో కీలక సాక్షి, వాచ్‌మన్ రంగన్నది కూడా ముమ్మాటికీ అనుమానాస్పద మరణమేనని భావిస్తోంది. అందుకే శుక్రవారం మంత్రివర్గ సమావేశానికి డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాను ప్రత్యేకంగా పిలిచించి, వివరాలు తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో డీజీపీని మంత్రివర్గ సమావేశానికి పిలవడం ఇదే మొదటిసారి.

**తీవ్రంగా పరిగణించాలన్న పవన్‌కల్యాణ్**

రంగన్న మృతిపై తమకున్న అనుమానాల్ని, వివేకా హత్య కేసులో ఇప్పటి వరకు జరిగిన పరిణామాల్ని డీజీపీ వివరించారు. గతంలో పరిటాల రవి హత్య కేసులో నిందితులు ఒకరి తర్వాత ఒకరుగా.. ఒకే తరహాలో మరణిస్తే, ఇప్పుడు వివేకా హత్య కేసులో సాక్షులు కూడా మరో తరహాలో వరుసగా మరణించడాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. దేశంలో మరెక్కడా ఇలా జరగలేదన్నారు. మీరు ఎక్కడైనా చూశారా అంటూ మంత్రి సత్యకుమార్‌ను ప్రశ్నించినట్టు తెలిసింది. వివేకా హత్య కేసులో సాక్షులు అనుమానాస్పదరీతిలో మరణించడం వెనుక కేసును నిర్వీర్యం చేసే కుట్రకోణం ఉందన్న అనుమానాన్ని మంత్రివర్గం వ్యక్తం చేసినట్టు సమాచారం. సాక్షులంతా ఇలా అనుమానాస్పదంగా మరణించడాన్ని తీవ్రంగా పరిగణించాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేర్కొన్నట్టు తెలిసింది. ఆరుగురు సాక్షులు మరణించడానికి ముందు వారి ఆరోగ్య పరిస్థితి, కుటుంబ నేపథ్యంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

**ఇటీవల మరణించిన వాచ్‌మన్ రంగన్న**

సిట్ దర్యాప్తును వేగంగా పూర్తి చేయించాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపాలని మంత్రివర్గం నిర్ణయించింది. వాచ్‌మన్ బి.రంగన్న రెండు రోజుల క్రితం చనిపోతే... పోలీసులు కొట్టడం వల్ల మరణించాడంటూ 'సాక్షి' టీవీలో
ప్రసారం చేశారని చంద్రబాబు తెలిపారు. అదంతా నెపాన్ని పోలీసులపైకి నెట్టేసే కుట్ర అని, వైకాపా నేరస్వభావం ఎంత తీవ్రంగా ఉంటుందో చెప్పడానికి ఇదే నిదర్శనమని ఆయన పేర్కొన్నట్లు తెలిసింది. వివేకా అంత్యక్రియల్లో పాల్గొనేందుకు జగన్, ఆయన సతీమణి భారతిలను హైదరాబాద్ నుంచి పులివెందులకు తీసుకొచ్చిన కారు డ్రైవర్ నారాయణ యాదవ్ అనుమానాస్పద మృతి గురించీ ప్రస్తావించారు. జగన్‌కు కోడికత్తి గాయమైనప్పుడు హైదరాబాద్‌లో చికిత్స పొందిన ఆయన సన్నిహితుల ఆస్పత్రిలోనే నారాయణయాదవ్ చనిపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నట్టు సమాచారం. వివేకా హత్య కేసులో మిగతా సాక్షులకు భద్రతను పటిష్ఠపరచాల్సిన అవసరంపై చర్చ జరిగింది.

**రాజకీయాల్ని నేరమయం చేసిన జగన్**

రాజకీయం ముసుగులో రాష్ట్రంలో కరడుగట్టిన నేరస్థులున్నారని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. వైకాపా అధ్యక్షుడు జగన్ స్వప్రయోజనాల కోసం రాజకీయాల్ని నేరమయం చేశారని, 'సాఫిస్టికేటెడ్ క్రిమినలైజేషన్'కు పాల్పడుతున్నారని మండిపడ్డట్లు తెలిసింది. ప్రజల్ని ఏమార్చేందుకు, సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు టీవీ, పత్రిక పెట్టుకుని జగన్ అరాచకాలు చేస్తున్నారని.. వాటిని తిప్పికొట్టాలని మంత్రులకు సూచించినట్టు సమాచారం. వివేకా హత్య కేసును నీరుగార్చేందుకు జగన్ ఎలాంటి పన్నాగాలకు పాల్పడ్డారో మంత్రులతో చర్చించారు. వివేకా గుండెపోటుతో చనిపోయారని ఆ రోజు సాక్షిలో ప్రసారం చేయడాన్ని చూసి.. మొదట తాను కూడా అదే జరిగిందని అనుకున్నానని, ఆ తర్వాత అసలు కుట్ర బయటపడిందని ఆయన తెలిపారు. వివేకా గుండెపోటుతో చనిపోయారని విజయసాయిరెడ్డి ప్రకటించడం, సాక్ష్యాల్ని రూపుమాపేందుకు ప్రయత్నించడం, నారాసుర రక్తచరిత్ర అంటూ ఆ నెపాన్ని తనపై నెట్టేసేందుకు జగన్ ప్రయత్నించడం, జగన్ మొదట సీబీఐ విచారణ కోరి, తర్వాత అవసరం లేదనడం, ఈ కేసులో ప్రధాన నిందితుడు అవినాష్‌రెడ్డిని అరెస్ట్ చేయకుండా సీబీఐ అధికారుల్ని అడ్డుకోవడం, కేసు దర్యాప్తు చేస్తున్న సీబీఐ ఎస్పీ రామ్‌సింగ్‌పైనే ఎదురు కేసు పెట్టడం, అప్రూవర్ దస్తగిరిని బెదిరించడం వంటి పరిణామాల్ని చంద్రబాబు ప్రస్తావించినట్టు సమాచారం. రాజకీయం ముసుగులో వ్యవస్థీకృత నేరాలకు పాల్పడుతున్న జగన్ వంటి వ్యక్తుల్ని అంత తేలిగా తీసుకోవద్దని, మంత్రులు, పార్టీ నాయకులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి సూచించారు. వివేకా హత్య కేసులో ఆయన కుమార్తె సునీతనే నిందితురాలిగా చూపించేందుకు జగన్ చేసిన ప్రయత్నాల్ని ఆయన ప్రస్తావించారు.

**ఆ ఆరుగురి మరణంపై అనుమానాలున్నాయి**

వివేకా హత్య కేసులో సాక్షులు, అనుమానితులైన కటికరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డ్రైవర్ నారాయణయాదవ్, కల్లూరి గంగాధర్‌రెడ్డి, ఈసీ గంగిరెడ్డి, డా.వైఎస్ అభిషేక్‌రెడ్డి, వాచ్‌మన్ రంగన్నలు మృతి చెందడం, వారికి కేసుకు ఉన్న సంబంధం గురించి డీజీపీ మంత్రివర్గ సమావేశంలో వివరించినట్టు తెలిసింది. ఈ మరణాలన్నింటిపై అనుమానాలున్నాయని, వాటన్నింటిపైనా విచారణ చేయిస్తున్నామని ఆయన చెప్పినట్టు సమాచారం. వాచ్‌మెన్ రంగన్న మరణమూ అనుమానాస్పదమే అనడానికి, ప్రాథమిక విచారణలో కొంత సమాచారం లభించిందని పేర్కొన్నట్టు తెలిసింది. ఒకటి, రెండు రోజుల్లో నివేదిస్తామని చెప్పారు. పోలీసుల వల్లే రంగన్న చనిపోయారంటూ ప్రచారం చేయటం వెనక వివేకా హత్య కేసు నిందితుల ప్రమేయం ఉండొచ్చనీ దర్యాప్తు చేస్తున్నామని చెప్పినట్టు తెలిసింది.

## పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే

- మొదటి పేజి తరువాయి

, మంత్రి నాదెండ్ల మనోహర్, శాసనమండలిలో జనసేన విప్ హరిప్రసాద్, జనసేన కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు. కాగా, పెండెం దొరబాబుతో పాటు పిఠాపురం నియోజకవర్గానికి చెందిన ఇతర వైసీపీ నేతలు కూడా జనసేన పార్టీలోకి వచ్చారు. వారికి నాదెండ్ల మనోహర్ జనసేన కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఇవాళ జనసేనలో చేరిన వారిలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కొత్తపల్లి పద్మ బుజ్జి, గొల్లప్రోలు మార్కెట్ కమిటీ చైర్మన్ మొగిలి వీర వెంకట సత్యనారాయణ కూడా ఉన్నారు.

## తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

తెలంగాణలో భారీగా ఐపీఎస్‌ల బదిలీలు జరిగాయి. మొత్తం 21 మందికి ప్రభుత్వం స్థాన కల్పించింది. ఈ మేరకు శుక్రవారం (మార్చి 7) సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ట్రాన్స్?ఫర్ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. అలాగే.. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలకు సైతం బదిలీ అయ్యారు. మిగిలిన 14 మంది ఎస్పీలు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రభుత్వం ఒకేసారి 21 మంది ఐపీఎస్?లను ట్రాన్స్?ఫర్ చేయడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## నామినేషన్ వేసిన నాగబాబు... వెంట నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్

ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా జనసేన నేత కొణిదెల నాగ బాబు నామినేషన్ వేశారు. ఏపీ అసెంబ్లీలో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినే షన్ పత్రాలను సమర్పిం చారు. నాగబాబు అభ్యర్థిత్వాన్ని మంత్రి నారా లోకేశ్ బలపరిచారు. నామినేషన్ కార్యక్రమంలో లోకేశ్, నాదెండ్ల మనోహర్, కొణతాల రామకృష్ణ, విష్ణుకుమార్ రాజు, బొలిశెట్టి శ్రీనివాస్, పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ... ఎమ్మెల్సీగా పోటీ చేసేందుకు తనకు అవకాశం ఇచ్చిన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు... తన నామినేషన్ ను బలపరిచిన నారా లోకేశ్, నాదెండ్ల మనోహర్ కు ధన్యవాదాలు తెలిపారు.

## నాగార్జున యూనివర్సిటీ బీఎడ్ ప్రశ్నాపత్రం లీక్

ఆచార్య నాగార్జున యూనివ ర్సిటి పరిధిలో బీఎడ్ పరీక్షల ప్రశ్నాపత్రం లీక్ అయింది. బీఎడ్ మొద టి సెమిస్టర్ కు సంబంధించి ఇవాళ మధ్యాహ్నం 2 గంటలకు ప్రాస్పెక్టివ్స్ ఇన్ చైల్డ్ డెవలప్ మెంట్ పరీక్ష జరగాల్సి ఉండగా... పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే పేపర్ లీక్ అయింది. కాలేజీల యాజమాన్యాలే పేపర్ లీక్ చేసినట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే, దీనిపై ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పీజీ పరీక్షల కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుబ్బారావును మీడియా వివరణ కోరగా... పరీక్ష ప్రారంభానికి 30 నిమిషాల ముందు సీడీ ద్వారా పేపర్ రిలీజ్ చేశారని, అది బయటికి ఎలా లీకైందో తెలియదని బదులిచ్చారు. కాగా, నిన్న జరిగిన పరీక్షలోనూ క్వశ్చన్ పేపర్ అరగంట ముందే బయటికి వచ్చినట్టు తెలుస్తోంది.

## పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి?

పెంచాల్సిన వేతనాలను తగ్గించడమేమిటి ముఖ్యమంత్రి గారూ? అంటూ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులకు డీఏలు ఇవ్వడం లేదని, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి వేతనాలు పెంచడం లేదని విమర్శించారు.డ్రైవర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లకు 25 శాతానికి పైగా వేతనాలు తగ్గించడం దుర్మార్గమని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మతిలేని చర్యలకు పాల్పడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.
ఔట్ సోర్సింగ్ సిబ్బంది వేతనాలను నాలుగేళ్లుగా ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గుణపాఠం చెప్పినా తీరు మారదా? అని ప్రశ్నించారు. ఔట్ సోర్సింగ్ సిబ్బందికి తక్షణమే వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.

## బకాయిల కోసం సచివాలయం చుట్టూ తిరగొద్దు

- మొదటి పేజి తరువాయి

ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులకు బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రూ.8 వేల కోట్ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ మాసం నుంచి ప్రతి నెలా రూ.600 కోట్లు చెల్లిస్తామని చెప్పారు. ఉద్యోగుల పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. పెండింగ్ డీఏలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందిస్తూ... పెండింగ్ బిల్లుల కోసం సచివాలయం చుట్టూ తిరగొద్దని ఉద్యోగులకు సూచించారు. ఉద్యోగులకు బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. రూ.8 వేల కోట్ల బకాయిలను క్రమపద్ధతిలో చెల్లిస్తామని స్పష్టం చేశారు. ఏప్రిల్ మాసం నుంచి ప్రతి నెలా రూ.600 కోట్లు చెల్లిస్తామని చెప్పారు.

## దక్షిణాది రాష్ట్రాలపై ప్రతీకారం తీర్చుకోవడానికే... డీలిమిటేషన్

- మొదటి పేజి తరువాయి

అందుకు డీలిమిటేషన్ అంశాన్ని వాడుకుంటోందని వివరించారు. డీలిమిటేషన్ అమలు జరిగితే ఉత్తరాది రాష్ట్రాలకే లబ్ధి చేకూరుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కేంద్రం ఆదేశాలతోనే దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను సమర్థంగా అమలు చేశాయని అన్నారు. కేంద్రం మరో 30 ఏళ్ల పాటు డీలిమిటేషన్ ను వాయిదా వేయాలని, అప్పుడు దక్షిణ భారతదేశంలో జనాభా ఏ రీతిలో పెరుగుతుందో చూడాలన్నారు.
జాతీయ మీడియా సంస్థ ఇండియా టుడే నిర్వహించిన సదస్సులో రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

## రేవంత్ సర్కార్ కొత్త వ్యూహం.. నిధులు రాబట్టేందుకు కేంద్రంపై ఒత్తిడి

- మొదటి పేజి తరువాయి

ప్రధాన మంత్రి మోదీని, సంబంధిత కేంద్ర మంత్రులను కలిసి వినతిపత్రాలు ఇచ్చారు. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్డు అంశాలపై విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. దీంతో పాటు పెండింగ్ ప్రాజెక్టులపై రాష్ట్రానికి చెందిన ఎంపీలు పార్టీలకతీతంగా పార్లమెంటు ఉభయ సభల్లో లేవనెత్తేలా వ్యూహరచన చేస్తోంది.

# సిసి రోడ్డు మంజూరు



**మార్చ్ 08 ( సీ కే న్యూస్) చేగుంట :**చేగుంట మండల్ జేత్రం తండ లోలి దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి చొరవతో వారి ఆదేశాలతో 10 లక్షల సీసీ రోడ్ పనినీ ప్రారంభించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ మరియూ మాజీ సర్పంచ్ రాంపూర్ కాశబోయిన భాస్కర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు ఫకీర్ నాయక్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మల సురేష్ తండ నాయకులు హనుమంతు లక్ష్మణ్ రమేష్ టిక్య పాల్గొన్నారు

## తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ 2 సీట్లు సాధించిన సందర్భంగా భద్రాచలంలో స్వీట్లు పంపిణీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,** భద్రాచలం బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మిఠాయిలు స్వీట్లు పంచరు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ రావు, బిజెపి జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు ఆధ్వర్యంలో బస్ స్టాండ్ ఆవరణలో బిజెపి నాయకులు తో స్వీట్లు, మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమాని ఉద్దేసించి బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా మాట్లాడుతూ రాష్ట్ర లో బిజెపి పార్టీ మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీచేసి అందులో రెండు బీజేపీ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలుపొందారు. ఒకటి పట్టభద్రులు అంజిరెడ్డి , రెండవది టీచర్స్ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య గెలుపొందారు. ఈ విజయంతో ఉపాధ్యాయ సంఘాల్లో బిజెపి పార్టీపై ఉన్న అపారమైన విశ్వాసం నమ్మకం మరింత బలపడిందన్నారు. భారతీయ జనతా పార్టీకి అండగా నిలిచిన తెలంగాణ ఉపాధ్యాయ మరియు పట్టభద్రుల విజయం కోసం నిత్యం శ్రమించిన పార్టీ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి పార్టీ ఏ ప్రత్యామ్నాయం అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు ములిశెట్ట రాంమోహన్ రావు,చెల్లుబోయిన వెంకన్న, ఆవుల సుబ్బారావు,పి సి కేశవులు, దేవరపల్లి వెంకటేశ్వర రావు, మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు ముక్కేర కోటేశ్వరి, అల్లాడి సుబ్బారావు, టైలర్ కనసాగి శ్రీనివాస్, విశ్వనాథ, నిఖిల్, సాయి లక్ష్మణ్, ఉపేంద్ర, గడ్డం శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారెంటీలా అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 7** .మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీల ఎన్నికల్లో గెలిపించిన యువత ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయం యువత , ఉపాధ్యాయుల విజయంగా అభివర్ణించారు. మోడీ పై రాష్ట్ర ప్రజల విశ్వాసం అలానే ఉన్నదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని , కాంగ్రెస్ పార్టీ నీ నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎమ్మెల్సీ ఎన్నికలతో సుస్పష్టమైందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం తో కాంగ్రెస్ కంగు తిన్నదని, కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని, ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ పార్టీ విఫలమైందని,మీడియా ద్వారా మాట్లాడినారు.

## ఎన్ సి డి క్యాంప్, పోలంపల్లిలో




**మార్చ్ 08 ( సీ కే న్యూస్) చేగుంట** :మెదక్ జిల్లా చేగుంట మండల్ పోలంపల్లి గ్రామంలో 07,03,2025, శుక్రవారం నాడు ఏఎన్ఎం ఆధ్వర్యంలో ప్రతినెల ఎన్ సి డి క్యాంప్ నిర్వహించి వృద్ధులకు మరియు ప్రజలకు అందుబాటులో ఉండి వారి ఆరోగ్య సమస్యల గురించి తెలుసుకొని బిపి షుగర్ టెస్ట్, పరీక్షలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో, ఏఎన్ఎం, నాగమణి,అంగన్వాడి, టీచర్ మమత, ఆశ వర్కర్, లక్ష్మి, ఆయమ్మ, రజిత గ్రామ వృద్ధులు, విఠల్, బాలమణి, సిద్దమ్మ, ఎల్లమ్మ, పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





**వేములపల్లి సి కె న్యూస్ మార్చి 7 :**మార్చి 8వ తారీఖున జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగ వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో శుక్రవారం గ్రామ మాజీ సర్పంచ్ కట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో తాజా మాజీ సర్పంచ్ మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి అధ్యక్షతన జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగ వేదికను అలంకరించిన మహిళా మణులు రహినా భేగం శెట్టిపాలెం హిందీ టీచర్,ఎమ్ రామాదేవి ఎస్జీటీ శెట్టిపాలెం,ప్రసన్న మరియు పలువురు మహిళలు మాట్లాడుతూ పూర్వపు రోజులలో మహిళలు వంటగదికే పరిమితమయ్యారని మారుతున్న కాలానికి అనుగుణంగ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని పురుషులతో సమానంగా గగన తలంలో విమానాలు నడిపే స్థాయికి ఎదగటం మహిళ లోకానికి గర్వకారణం అని అన్నారు ముందు రోజులలో రాజకీయాంగా 33శాతం రిజర్వేషన్ కూడా రాబోతుందని రాజకీయాంగ కూడా మహిళలు ఎదగాలని అన్నారు ఈ సందర్భంగా ప్రభుత్వ రంగాలలో రాణిస్తున్నటువంటి పలువురు మహిళలను శాలువాలతో సన్మానించి శీల్డ్ లు అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు నక్క శేఖర్ పిఎసిఎస్ చైర్మన్,మారేపల్లి నవీన్ రెడ్డి పంచాయతీ సెక్రెటరీ,గౌరు శ్రీనివాస్,మజ్జిగపు సుధాకర్ రెడ్డి, గోపాల్ రావు, నక్క శ్రీధర్, బోయ సైదులు,,సంధ్య,సుభద్ర తదితరులు పాల్గొన్నారు

## దమ్మపేట ప్రధాన రహదారిపై స్వచ్ఛభారత్



**సి కె న్యూస్ మార్చి 07(దమ్మపేట ప్రతినిధి) గోళ్ళ వెంకటేశ్వరరావు:**అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం దమ్మపేట పంచాయితీ ప్రధాన రహదారిపై స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది . పంచాయితీ సిబ్బంది పారిశుద్ధ్య కార్మికులు వివిధ ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు ఈ స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొన్నారు . ప్రధాన రోడ్డు కు విరువైపుల ఉన్న చెత్త చెదారాన్ని తొలగించారు . స్థానిక జయలక్ష్మి థియేటర్ దగ్గర నుంచి అర్బన్ కాలనీ వరకు రోడ్ల శుభ్రతలను చేపట్టారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ పౌరులు రోడ్లపై చెత్త వెయ్యకుండా స్వయంగా జాగ్రత్తలు చేపట్టాలని అన్నారు . ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అన్నారు .

**పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే**

స్వచ్ఛభారత్ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యే పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు . రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్కుతో మరణించిన రంగు కోకిల కుటుంబాన్ని పరామర్శించారు . అనారోగ్య సమస్యతో బాధపడుతున్న కాంగ్రెస్ నాయకుడు రొయ్యల కుమారు మరో కాంగ్రెస్ నాయకుడు భాష కుటుంబాన్ని పరామర్శించారు . ఇటీవల అనారోగ్యంతో మరణించిన అత్తులూరి పాపారావు , నక్క సూర్యచంద్రరావు కుటుంబాలను పరామర్శించారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు .

## హైదరాబాదులో 9న జరిగే పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలి




హనుమకొండ జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీరాముల విజయ్ కుమార్

**సి కె న్యూస్ 7 శుక్రవారం హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**మార్చి 9వ తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్, నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న అఖిల భారత పద్మశాలి మహాసభలను విజయవంతం చేయాలని అఖిల భారత పద్మశాలి సంఘం, హనుమకొండ జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీరాముల విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం ధర్మసాగర్ మండల కేంద్రంలో పద్మశాలి మహాసభల పోస్టర్ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాముల విజయ్ కుమార్ మాట్లాడుతూ 17వ అఖిల భారత పద్మశాలి మహాసభ, 8వ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహాసభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అఖిల భారత మహాసభలకు ముఖ్యఅతిధిగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతారని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ కుమార్ ఈరవత్రి, పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు శ్రీధర్ ఎన్. సుంకర్వార్ తదితర ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, అన్ని రంగాల్లో వెనుకబడిన పద్మశాలీల అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రోత్సహం కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంలో పద్మశాలీలకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మసాగర్ పద్మశాలి సంఘ నాయకులు గుర్రపు లక్ష్మీనారాయణ, మండల వెంకటేశ్వర్లు ,. సదానందం , యువజన నాయకులు గుర్రపు రాజేష్, రంజిత్, పద్మశాలి కుల బంధువులు పాల్గొన్నారు.

## మహిళలపై జరుగుతున్న దాడులు పరువు హత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.

ప్రగతిశీల మహిళా సంఘం ( పి ఓ డబ్ల్యు) జిల్లా కార్యదర్శి కెచ్చల కల్పన పిలుపు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలపై దాడులు పరువు హత్యలు హత్యాచారాలు జరగడం దారుణమైన విషయమని వీటిని ప్రగతిశీల శక్తులు ఖండించాలని ప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి పిలుపు నిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరణించుకొని. శుక్రవారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కార్యాలయంలో శ్రీమతి మునిగల మహేశ్వరి అధ్యక్షత నా మహిళా సమావేశం జరిగింది మహిళా రక్షణ కోసం ఎన్నో చట్టాలు ఉన్న మహిళల్ని కాపాడలేకపోతున్నాయని రాజ్యాంగం కూడా కాపాడ లేకపోతుందని కల్పన ఆవేదన వ్యక్తం చేశారు.బీజేపీ నరేంద్ర మోడీ నాయకత్వంలో మోడీ ప్రభుత్వం మహిళల ఎడల మరింత దారుణమైన పరిస్థితి లో నికి నెట్ట వెయ్యాలని, ప్రయత్నం చేస్తున్నదని ప్రస్తుతం రాజ్యాంగ స్థానంలో సనత ధర్మ సూత్రాలు ప్రవేశపెట్టాలని ప్రయత్నిస్తుందని ఇట్టి ప్రయత్నాలను ప్రగతిశీల శక్తులు అడ్డుకోవాలని స్త్రీలు స్వేచ్ఛ స్వతంత్ర సమానత్వం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకులు కె రంగారెడ్డి, పి ఓ డబ్ల్యు జిల్లా సహాయ కార్యదర్శి సరోజిని, శారద, కుమారి , శాంతమ్మ , కృష్ణవేణి , చినతల్లి, దాసరి సాయన్న, మునిగల శివ , పాలెం చుక్కయ్య. తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ బీచ్ లో గుర్తు తెలియని మృతదేహం




**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 07 :** విశాఖపట్నం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి విశాఖపట్నం నేవల్ కోస్టల్ బ్యాటరీ ఆపోజిట్ సంద్రో రాళ్ళు మీద ఒక గుర్తు తెలియని మగ మృతదేహం తేలి ఉంది అది ఎవరో గుర్తించినట్లయితే వన్ టౌన్ పిఎస్ వారికి తెలియపరచడానికి , కోరుతున్నాం,9440796019./08912563632,9390484063.

## కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో వ్యతిరేకత, ఎమ్మెల్సీ ఎన్నికలలో స్పష్టమైనది.

- బిజెపి పార్టీ జిల్లా నాయకులు కొప్పుల యాదిరెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 7** .మీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీల ఎన్నికల్లో గెలిపించిన యువత ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విజయం యువత , ఉపాధ్యాయుల విజయంగా అభివర్ణించారు. మోడీ పై రాష్ట్ర ప్రజల విశ్వాసం అలానే ఉన్నదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధిక స్థానాలను కైవసం చేసుకుంటుందని , కాంగ్రెస్ పార్టీ నీ నమ్మే పరిస్థితిలో రాష్ట్ర ప్రజలు లేరని, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత ఎమ్మెల్సీ ఎన్నికలతో సుస్పష్టమైందన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి విజయం తో కాంగ్రెస్ కంగు తిన్నదని, కాంగ్రెస్ చెప్పే మాయ మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని, ఆరు గ్యారెంటీల అమలుపై కాంగ్రెస్ పార్టీ విఫలమైందని,మీడియా ద్వారా మాట్లాడినారు.

## స్టేషన్ ఘనపూర్ కు 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాక



**సీకే న్యూస్ మార్చ్ 7 శుక్రవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:**ఈ నేల 16న స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విచేయచ్చున సందర్భంగా భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుంది,

స్థానిక ఎం.ఎల్.ఏ శ్రీ కడియం శ్రీహరి ఆదేశాల మేరకు మండల కమిటీ ఆధ్వర్యంలో మండల సమన్వయ కమిటీ సభ్యులు రాయగూడెం,కాశగూడెం గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది.

# సేవాలాల్ సేన చంద్రుగొండ మండల అధ్యక్షుడిగా అజ్మీర రమేష్ నాయక్.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**చంద్రుగొండ మండల కేంద్రంలో సేవాలాల్ సేన సమావేశం జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ పాల్గొన్నారు వారు ఈ సమావేశానికి ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రుగొండ మండల కేంద్రంలో మండల నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని మండల అధ్యక్షులుగా అజ్మీర రమేష్ నాయక్ ను నియమించారు. అనంతరం వారికి నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని అన్నారు. 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాలలో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలని నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత



స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవాలాల్ సేన అని అన్నారు గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవాలాల్ సేన ఎల్లప్పుడు వెంట ఉంటదని అన్నారు

మండల అధ్యక్షులు అజ్మీర రమేష్ నాయక్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అదేవిధంగా రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు నాయక్ మరియు జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు బంజారా జాతి ఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటం చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు గుగులోతు శ్రీను నాయక్, శ్రావణ్ నాయక్, తారాచంద్ నాయక్, లాలు నాయక్, బాలాజీ నాయక్, వీరు నాయక్ తదితరులు పాల్గొన్నారు


# సింగరేణి ఉన్నత పాఠశాల నందు ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**సింగరేణి ఉన్నత పాఠశాల పివి కాలనీ మణుగూరు నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పాఠశాల హెచ్ఎం ఈ జీ స్వరూప రాణి ఆధ్వర్యం లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయినిలను మరియు ఉపాధ్యాయేతర సిబ్బందిని సన్మానించుకోవడం జరిగింది ఇందులో భాగంగా పాఠశాల ప్రథమ మహిళ ఐన హెచ్ఎం మేడం ఈ జీ స్వరూప రాణిని ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఎంతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా స్త్రీలు పురుషులతో పాటు సమానత్వాన్ని పొందిన ఈ రోజును పురస్కరించు కొని మహిళా ఉపాధ్యాయినిలకు కూడా ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మహిళల గొప్పతనం గురించి పాఠశాల హెచ్ఎం ఈ జీ స్వరూప రాణి మాట్లాడుతూ సృష్టికి మూలం అమ్మ మనకు జన్మనిచ్చిన తల్లికి మనమందరం రుణపడి ఉండాలని తెలియజేశారు, అనంతరం మహిళల గొప్పతనం గురించి ఉపాధ్యాయులు ప్రసంగించడం జరిగింది కార్యక్రమం.లో హెచ్ఎం ఈ జీ స్వరూప రాణి, సీనియర్ ఉపాధ్యాయిని కళ్యాణి, వేణు సార్, కృష్ణ బాబు సార్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# మావోయిస్టులకు వ్యతిరేకంగా వెలసిన వాలు పోస్టర్లు.





**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,మార్చి 7,**
టేకులపల్లీ మండలం బోడు పోలీస్ స్టేషన్ పరిది లో గల వలస ఆదివాసి గ్రామాలైన సిద్దరాం,మోట్లగూడెం, నాగరం జోగు ,ఆదివాసి గ్రామాలైన పాతర్లగడ్డ, మొరుట్ల, కొప్పురై, ఒడ్డుగూడెం రామచంద్రుని పేట, గ్రామాలలో మావోయిస్టులు వ్యతిరేకంగా వెలసిన వాలు పోస్టర్లు కలకలం రేపుతున్నాయి ఈ వాలు పోస్టర్లు ట్రైబల్ యూత్ అసోసియేషన్ పేరుతో వెలవడంతో స్థానికంగా కలకలం రేపుతున్నాయి. శాంతియుత జీవనం మన హక్కు అనుమానితుల సమాచారం ఇద్దాం పోలీస్ శాఖకు సహకరిద్దాం మావోయిస్టుల వద్దు అభివృద్ధి అంటూ బుధవారం వాలు పోస్టర్లు వెలిశాయి. ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న వలస ఆదివాసీ గ్రామాలలో ఒక్కసారిగా మావోయిస్టులకు వ్యతిరేకంగా ట్రైబల్ పేరుతో వాలు పోస్టర్లు వేలవడంతో వలస ఆదివాసీ గ్రామప్రజలు ఒక్కసారిగా ఉలికిపడ్డారు.

# మహిళా శక్తి ప్రపంచానికే స్ఫూర్తి.

- ఓర్పు, సహనం మహిళల సొంతం.
- ప్రతి స్త్రీమూర్తికీ మనస్ఫూర్తిగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు.
- జాతీయ వినియోగదారుల మానవ హక్కుల పరిరక్షణ సమితి.
- తెలంగాణ రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు.



**సీ కే న్యూస్ :**ఒకప్పుడు వంటింటి కే పరిమితమైన మహిళలు నేడు ప్రపంచానికే స్ఫూర్తిగా నిలుస్తున్నారని, అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తునే కుటుంబ బాధ్యతలు సక్రమంగా నెరవేరస్తునే ఉద్యోగులుగా, ప్రజాప్రతినిధులుగా తమ సత్తాచాటుతున్నారని,
జాతీయ వినియోగదారుల మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర సీనియ
ర్ ఉపాధ్యక్షులు మందడి సంజీవరావు అన్నారు. శుక్రవారం ఆయన ఆ సంఘం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి స్త్రీ మూర్తికీ మనస్ఫూర్తిగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఒకప్పుడువంటింటికే పరిమితమైన మహిళలు నేడు ప్రపంచానికే స్ఫూర్తిగా నిలుస్తున్నారని, అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా రాణిస్తున్నారన్నారు . కుటుంబ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తిస్తూనే ఉద్యోగులుగా, ప్రజాప్రతినిధులుగా తమ సత్తాచాటుతున్నారని,
ఉదయం నుంచి రాత్రి వరకు విశ్రాంతి లేకుండా శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. కోల్‌బెల్ట్ ప్రాంతమైన మణుగూరు ఏరియాలో మహిళ లు బొగ్గుబావుల్లోను, ఉపరితలం పైనా పని చేస్తున్నారని, మహిళల అభ్యున్నతి ద్వారానే కుటుంబం, సమాజాభివృద్ధి సాధ్యమవుతుం
దన్నారు . ప్రభు త్వాలు సైతం మహిళల సంక్షేమానికి ప్రత్యేక పథకాలను ప్రవేశపెడుతున్నాయ
ని,రాజ కీయాల్లో కూడా మహిళలు ముఖ్య పాత్ర పోషిస్తున్నారని, చట్టసభల్లో రిజర్వేషన్లను అమలు చేయడంతో పార్లమెంట్ నుంచి పంచాయతీ, మున్సిపల్ వరకు రాజకీయాల్లో ప్రముఖ పాత్ర వహిస్తున్నారన్నారు. ఆడ పిల్లలు గా పుట్టినందుకు గర్వపడాలని, ప్రకృతి తో, దేవతలతో స్త్రీని పోలుస్తారని,కాని సమానత్వం ఆలోచన ప్రతీ ఒక్కరికి కలగాలన్నారు. స్త్రీని గౌరవించినప్పుడే మనుగడ, అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. మహిళల బాగోగులు, త్యాగాలు గుర్తించి అభినందించడమే కాకుండా ఎల్లవేళలా ప్రేమాభిమానాలు, ప్రోత్సాహాన్ని అందించడంలో ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు .

# రేగళ్ల, పెద్దతండా గ్రామాలనుంచి సిపిఐలో చేరిన 50 కుటుంబాలు.

- ఏజెన్సీ ప్రజల వెన్నంటివుండేది కమ్యూనిస్టు పార్టీనే.
- గిరిజన గ్రామాల అభివృద్ధికి కృషి జరుగుతోంది.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**లక్ష్మీదేవిపల్లి : మండల పరిధిలోని రేగళ్ల, పెద్దతండా గ్రామాలకు చెందిన యాభై కుటుంబాలవారు సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సమక్షంలో సీపీలో చేరారు. వీరికి ఎర్ర కండువా కప్పి పార్టీలోని అహ్వాహించిన అనంతరం ప్రాధమిక సభ్యత్వాన్ని అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశం లో సాబీర్ పాషా మాట్లాడుతూ కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మారుమూల ఏజెన్సీ గ్రామాలపై ప్రేత్యేక ద్రుష్టి సారించి అభివృద్ధి పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నారన్నారు. ఇప్పటికె వివిధ పథకాల్లో మంజూరైన నిధులతో అంతర్గ రోడ్లు, గ్రామీణ ప్రధాన రహదారులు, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించారని, పెండింగులో వున్నపనులకు త్వరలో మంజూరి లభిస్తుందని తెలిపారు. వచ్చే వేసవిని దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు ప్రారంబించాలని కూనంనేని అధికారులను ఆదేశించారని తెలిపారు. కొత్తగూడెం జిల్లాలోని గిరిజనులకు అండగా ఉండి వారిపక్షాన అనేక పోరాటాలు నిర్వహించింది కమ్యూనిస్టు పార్టీనేనని, గిరిజనుల సాగులో ప్రతి ఎకరాకు హక్కులు కల్పించడమే లక్ష్యంగా పోరాడి హక్కును సాధించి పెట్టామన్నారు. ఇండ్లు లేని పేదలకు పక్కాగృహాలు, అర్హులైన ప్రతి కుంటుంబాని కి ప్రభుత్వ సంక్షేప పథకాలు అందేవరకు కమ్యూనిస్టు పార్టీ పోరాడుతుందన్నారు. పార్టీలో చేరినవారిలో బరపటి రాంబాబు, ముక్కెర రమేష్, ముక్కెర రాంప్రసాద్, తూనెం సతీష్, రామగిరి గోపి, నన్య, మహంకాళి సందీప్, బాలిన రాజు, మాడెం బాలకృష్ణ, బానోత్ కిషన్, ధారావత్ మంగ్య,భానోత్ విఠల్, ధారావత్ శివ, భూక్య వీరన్న, భూక్యా వెంకటేష్, గంగరబోయిన వీరబాబు, సిక్కుల సాగర్, మేకల వెంకటేష్,భానోత్ నాగరాజు, భానోత్ గణేష్, భానోత్ దేవా, మేకల ప్రభయ్య,బానోత్ శత్రు, మేకల రాజబాబు,మేకల ఎల్లయ్య,పెద్ద బొమ్మ ప్రసాద్, లకావత్ మురళి, భుక్యా సుమన్, భూక్య రామదాస్, బుక్యా కిషన్, భూక్య రమేష్, నూనవత్ నర్సింగ్ తదితరులున్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మండల నాయకులు దీటి లక్ష్మి పతి, కంటెం శ్రీనివాస్, మిర్యాల రాము, ఎర్రయ్య, దేవరగట్ల రాంబాబు, మాడెం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 10న చలో హైదరాబాద్ -సంగిశెట్టి క్రిస్టఫర్

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 7.**ఈ నెల 10న తెలంగాణ మిలియన్ మార్చ్ డే ను గుర్తు చేస్తూ టి యు జెఏసి ఆధ్వర్యంలో హైదరాబాద్ ట్యాంక్ బండ్ నుండి అమరవీరుల స్తూపం వరకు ర్యాలీని జయప్రదం చేయాలని టి యు జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగిశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన శుక్రవారం టి యు జెఏసి సమావేశంలో మాట్లాడుతూ బలిదానాలతో త్యాగాలతో రాష్ట్రాన్ని సాధిస్తే నేటి వరకు ఉద్యమకాలను గుర్తించలేదని ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన అన్నారు ఈ సమావేశంలో మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి పిట్టల విజయలక్ష్మి రమేష్ కొత్త రామ్ చందర్. గట్టు సుధాకర్ కోయకూర.బాబు కానుకుంట్ల పుష్పలత



మంటి..లింగయ్య మొగిలిపాక నరసింహ జోగు యాదయ్య బట్టు యాదయ్య. తదితరులు పాల్గొన్నారు

# అంత్యక్రియలకు కందులఆర్థిక సహాయం



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 07 :** స్థానిక 34వ వార్డు తారకరామా కాలనీలో మృతి చెందిన పి.రవణమ్మ కుటుంవానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు అండగా నిలిచారు.వారికి కుటుంబాన్ని ఆదుకున్నారు.
మృతి చెందిన రవణమ్మ అంత్యక్రియలకు ఆయన ఆర్థిక సహాయం చేసారు.
ఈ సందర్భంగా కందుల నాగరాజు మాట్లాడుతూ మానవ సేవే , మాధవ సేవ అన్నారు.
ప్రతీ ఒక్కరూ మానవత్వంతో స్పందించి సాటి వారికి సహాయం చేయాలని కోరారు.
సేవే దైవం అని చెప్పారు.ఎటువంటి స్వార్థం లేకుండా ఇతరులకు సహాయం చేయడం వలన చాలామందికి స్ఫూర్తిగా నిలుస్తామని అన్నారు. వార్డు పరిధిలోనే కాకుండా నియోజకవర్గ పరిధిలో కూడా తన సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.
ఈ కార్యక్రమంలో కె.కృష్ణ, భారతి, చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# కాపు సీతాలక్ష్మిని ఆహ్వానించిన ప్రగతి గ్రామ సమైక్య.

- మాజీ చైర్ పర్సన్ కు మహిళా దినోత్సవ ఆహ్వానం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 07,** కొత్తగూడెం ఆరవ వార్డు రామవరంలో చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామ పంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మార్చి 11 మంగళవారం గౌతమ్ పూర్ గ్రామ పంచాయతీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు పాల్గొనాలని కొత్తగూడెం మాజీ మున్సిపల్ చైర్పర్సన్ బిఆర్ఎస్ నాయకురాలు కి ఆహ్వానం అందజేసిన గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు. సానుకూలంగా స్పందించిన సీతాలక్ష్మి తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత మల్లేశ్వరి ఉమా లావణ్య పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబానికి వాసుపల్లి రూ.5 వేలు సాయం



**సి కే న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) మార్చి 07 :** మైనార్టీ వర్గానికి చెందిన ఓ పేద వధువు వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ రూ. 5 వేలు ఆర్థిక సాయం అందించారు. దక్షిణ నియోజకవర్గ పేదల ఆపద్బాంధవుడు వాసుపల్లి గణేష్ కుమార్ నిర్విరామ సేవ కార్యక్రమంలో భాగంగా ఆశీలమెట్ట కార్యాలయంలో ముస్లిం వధువు కి ఐదువేల నగదును అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గంలో తనపై ఎంతో ప్రేమ అభిమానాలు చూపించే ముస్లిం మైనారిటీలకు ఎప్పుడు అండగా ఉంటానని వెల్లడించారు. మహమ్మద్ సలీం రషీద బేగం కుమార్తె వివాహ వేడుకలకు వాసుపల్లిని ఆహ్వానించారు. ఈ మేరకు ఒక్కటి కాబోతున్న పర్వీణ్( షాహిన్), మహమ్మద్ సుభాని జంట నిండు నూరేళ్లు దాంపత్య జీవితాన్ని సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించాలి. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ విశాఖ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా సెక్రటరీ అమ్మాజీ, 30వ వార్డ్ అధ్యక్షుడు దశమంతక మాణిక్యాలరావు, 35వ వార్డ్ అధ్యక్షుడు ఆలూపన కనకా రెడ్డి, 39వవార్డ్ అధ్యక్షుడు ముజుబ్ ఖాన్,42వవార్డ్ అధ్యక్షుడు భీశెట్టి ప్రసాద్,లింగం శ్రీను,అరుగుల రాజు, వాసుపల్లి రాజు కోరాడ సురేష్, నౌషద్,వేణు,బుల్లెట్ రవి, తమ్మినేని శ్రీను,రోజా, రమణి,అజయ్, చింతకాయల వాసు, రాంరాజు తదితరులు పాల్గొన్నారు.

# డి ఆర్ డి ఏ పిడి విద్యా చందన్ కు మహిళా దినోత్సవ ఆహ్వానం.

**డిఆర్డిఏ పిడి అడిషనల్ కలెక్టర్ ను ఆహ్వానించిన ప్రగతి గ్రామ సమైక్య.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,**
కొత్తగూడెం ఐ డి ఓ సి కార్యాలయంలో చుంచుపల్లి మండలం గౌతంపూర్ గ్రామ పంచాయతీలో ప్రగతి గ్రామ సమైక్య వివోఏ పద్మ ఆధ్వర్యంలో మార్చి 11 మంగళవారం గౌతమ్ పూర్ గ్రామపంచాయతీ సింగరేణి కమ్యూనిటీ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు పాల్గొనాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిఆర్డిఏ పిడి అడిషనల్ కలెక్టర్ విద్యా చందన్ కుఆహ్వానం అందజేసిన గౌతమ్ పూర్ ప్రగతి గ్రామ సమాఖ్య సభ్యులు. సానుకూలంగా స్పందించిన అడిషనల్ కలెక్టర్ విద్యా చందన్ తప్పకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు హాజరవుతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవనిర్వాహక కమిటీ సభ్యులు సుమలత మల్లేశ్వరి ఉమా లావణ్య పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 07,** పాల్వంచ మండలం పాత పాల్వంచ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం అమలను ఆకస్మికంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మధ్యాహ్న భోజన మెనూను పరిశీలించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. విద్యార్థులతో భోజనం చేస్తూ కలెక్టర్ వారితో మమేకమై వారి బాగోగులను మరియు భోజనం పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ ఆహార నాణ్యతను అడిగి తెలుసుకున్నారు. ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను సబ్బుతో పరిశుభ్రంగా కడగాలని ఆయన సూచించారు. ఆహారాన్ని వదిలివేయరాదని, చక్కని ఆరోగ్యానికి ఆహారం సహకరిస్తుందని ఆయన చెప్పారు. పౌష్టిక ఆహారం పట్ల అవగాహన పెంచుకోవాలని, పౌష్టికాహారాన్ని ముఖ్యంగా బాలికలు విధిగా తీసుకోవాలని కలెక్టర్ బోధించారు. ఆహార పదార్థాలను వృధా చేయరాదని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో ఉండాలని కోరారు. ఉపాధ్యాయులు చెప్పిన అంశాలను బాగా గ్రహించాలని అందుకు ఏకాగ్రత అవసరమని కలెక్టర్ అన్నారు. పాఠ్యాంశాలలో సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. అనంతరం అధికారులతో మాట్లాడుతూ వంట వండే పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత్రలను ప్రతిరోజూ శుభ్రం చేయాలని సూచించారు. మెనూ ప్రకారం రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని తెలిపారు. చిన్నారులకు అందించే భోజనం నాణ్యత విషయంలో రాజీపడేది లేదని స్పష్టం చేశారు. పాఠశాలకు మంజూరైన స్పోర్ట్స్ మెటీరియల్ కిట్లను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం అమలను సరళతరం చేసేందుకు, అనుకూలంగా భోజనం చేసేందుకు వీలుగా కిచెన్ సెట్, ఐరన్ పొయ్యి ఏర్పాటు, బల్లలు, బెంచీలు మరియు విద్యార్థులకు ప్రత్యేకంగా లంచ్ బాక్స్ తో కూడిన బ్యాగ్ ను ఏర్పాటు చేసేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించి, నివేదికలు అందించాల్సిందిగా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర చారి, జిల్లా కోఆర్డినేటర్ సైదులు, సతీష్ కుమార్, ఎంఈఓ రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయురాలు పద్మలత, మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 07,** ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలు అర్హులు మాత్రమే మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటేల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు, ధరణి దరఖాస్తులపై సంబంధిత అధికారులతో టెలికాన్ఫిరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు పరిశీలనకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మాత్రమే ఎంపిక చేయాలని ఆదేశించారు. ఎంపీడీవోలు మరియు పంచాయతీ సెక్రటరీలు సమన్వయంతో పనిచేసే దరఖాస్తులు పరిశీలన చేపట్టాలన్నారు. ఎల్ వన్, ఎల్ టు,ఎల్ త్రీ లిస్టులను తయారు చేయాలని ఆదేశించారు. నివేదికలు ఆమోదం పొందిన వెంటనే ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. ఎల్ వన్ లో అర్హత లేని వారిని పరిశీలించి తొలగించాలని, తొలగించడానికి గల కారణాలను నమోదు చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కు అర్హత కలిగి ఉండి ఎల్ వన్ జాబితాలో పేరు రాని అర్హుల పేర్లను కూడా నమోదు చేయాలని సూచించారు. అదేవిధంగా ఎల్ టు మరియు ఎల్ త్రీ లో పేర్లు పొందుపరచడానికి గల కారణాలను కూడా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల అర్హుల జాబితాలో తండ్రికి పేరు వచ్చి పెళ్లి అయిన కొడుకు దరఖాస్తు చేసిన అర్హత ఉండి జాబితాలో రానటువంటి దరఖాస్తులను కూడా పరిగణలోనికి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తండ్రి పక్క గృహంలో నివసిస్తూ వివాహం అయిన కొడుకు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్నట్లయితే వారు అర్హత కలిగి ఉంటే అటువంటి వాటిని కూడా పరిగణలోనికి తీసుకోవాలని సూచించారు. ఎల్ వన్ అంటే శాశ్వత ఎలిజిబిలిటీ లిస్ట్ అని అయినా స్పష్టం చేశారు. ఎంపీడీవోలు పూర్తి బాధ్యతగా వ్యవహరించి అర్హత లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో జాబితాలో రాకుండా చూడాలని ఆదేశించారు.

జల్ సంచేయ్ జన్ భగీదారి (జె ఎస్ జె డి ) అమలు 1లో భాగంగా జిల్లాలో 2024 ఏప్రిల్ నుండి చేపట్టిన ఇంకుడు గుంతలు నిర్మాణాలు, ఫామ్ పాండ్స్ వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో క్యాచ్ ది రైన్ ను మరింత వేగవంతం చేయడానికి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు మరియు గ్రామాల్లో ఫామ్ పాండ్స్ లను తవ్వటానికి గల ఆవశ్యకతను ప్రజలకు తెలిసేలా పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ప్రభుత్వం భూముల క్రమ బద్ధీకరణకు మార్చి 31 వరకు భూముల క్రమబద్ధీకరణకు కల్పిస్తున్న 25% రాయితీని అందరూ సద్వినియోగపరుచుకునే ఇలా అవగాహన చేపట్టాలని, పెండింగ్ ఎల్లారెస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వేగవంతంగా చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

## జిల్లాస్థాయి మున్నూరు కాపు ఆత్మీయ సమావేశం విజయవంతం చేయాలి...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండలం, సారపాక గ్రామంలో మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాద్ అధ్యక్షతన "ఒకే కులం ఒకే సంఘం" అనే నినాదంతో మార్చి 9 వ తారీకు ఆదివారం నాడు జిల్లా స్థాయి మున్నూరు కాపు ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యక్రమానికి బూర్గంపాడు మండల వ్యాప్తంగా ఉన్న మున్నూరు కాపులు పార్టీలకతీతంగా, వర్గాలకు అతీతంగా ఈ సమావేశానికి హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాద్, కొత్తగూడెం జిల్లా నాయకులు కాసుల వెంకట్, జిల్లా కార్యదర్శి తోట తారక్, బూర్గంపాడు మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు వారాల వేణు, బెల్లంకొండ రామారావు, దారుగా, బి ఎం ఎస్ వెంకటేశ్వరరావు, గొర్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

- ముఖ్యఅతిథిగా హాజరైన కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి
- గృహిణి టు వ్యోమగామి మహిళలకు ఏదైనా సాధ్యమే




**సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 7:** ఈరోజు షాద్ నగర్ లోని శ్రీ కాకతీయ టాలెంట్ స్కూల్లో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కేశంపేట మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో విశాల మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధ్యమని, వారు గృహిణి నుంచి అంతరిక్షంలో వ్యోమగామి వరకు ఏ బాధ్యతను అయినా విజయవంతంగా నిర్వహించగల సత్తా వారి దగ్గర ఉన్నదని, వారు తలుచుకుంటే సాధ్యం కానిది ఏమీ లేదని అందరూ మహిళలు గుర్తించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ స్వాతి రెడ్డి,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గినప్పుడే మరింత సంక్షేమం సాధ్యం.

- ఉద్యోగుల పని సంస్కృతి మెరుగు పడాల్సిన అవసరం ఉంది.
- 38వ నిర్మాణాత్మక సమావేశంలో సీఎండీ ఎన్.బలరామ్.
- సింగరేణి సుస్థిర భవిష్యత్ కోసం సంపూర్ణ సహకారం.
- నూతన గనుల సాధన, బొగ్గు ధరల తగ్గింపునకు తీసుకునే చర్యలకు పూర్తి మద్దతు.
- ప్రగతితో సంక్షేమమూ కలిసి నడవాలన్నదే మా అభిమతం.
- గుర్తింపు సంఘం గౌరవ అధ్యక్షులు, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 07,** పోటీ మార్కెట్లో నిలదొక్కుకోవాలంటే సింగరేణి బొగ్గు ఉత్పత్తి వ్యయం తగ్గాల్సిన అవసరం ఉందని.. అలా జరిగితే ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించడంతో పాటు మరిన్ని నూతన పథకాలను ప్రారంభించుకోవడానికి అవకాశం ఉంటుందని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో గుర్తింపు కార్మిక సంఘం అయిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ తో జరిగిన 38వ నిర్మాణాత్మక సమావేశంలో ఆయన మాట్లాడారు.

సింగరేణి సంస్థ బొగ్గు అమ్మకం ధరలు కోల్ ఇండియా ధరల కన్నా, విదేశీ బొగ్గు ధరతో పోల్చితే ఎక్కువగా ఉంటున్నాయని, కనుక మన బొగ్గుకు క్రమంగా డిమాండ్ తగ్గుతోందని, ఇది చాలా ఆందోళనకరమని పేర్కొన్నారు. భూగర్భనుల్లో ఉత్పత్తి వ్యయం టన్నుకు 12 నుంచి 16 వేల రూపాయలకు చేరుకుంటుందన్నారు. ఉత్పత్తి ఖర్చు తగ్గించాలంటే ఉద్యోగులు పూర్తి పని గంటలు సద్వినియోగం చేస్తూ యంత్రాలను పూర్తిగా వినియోగించాలన్నారు. గైర్హాజరీలు చేస్తున్న కార్మికులపై తీసుకునే కఠిన చర్యలకు సహకారం అందించాలని, తద్వారా క్రమశిక్షణను పెంచడం సాధ్యమవుతుందన్నారు. నాణ్యత పెంపుదలకు మరింత కృషి జరగాలన్నారు. ఈ అంశాలను సవాళ్లుగా స్వీకరించాలన్నారు. నేడు ప్రపంచం థర్మల్ విద్యుత్ నుండి సోలార్ విద్యుత్తు, ఇతర గ్రీన్ ఎనర్జీ విధానాల వైపు అడుగులు వేస్తోంది కనుక సింగరేణి సంస్థ కూడా తన మనుగడ కోసం సోలార్ విద్యుత్తు, కీలక ఖనిజాల ఉత్పత్తి వంటి వ్యాపార విస్తరణ చర్యలను చేపట్టాల్సి వస్తోందన్నారు. కార్మిక సంఘాలు కంపెనీ ఆర్థిక స్థితిగతులు అర్థం చేసుకొని కార్మికుల్ని చైతన్య పరచాలని. కంపెనీ అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు.

సమావేశంలో పాల్గొన్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణి అభివృద్ధిలో కార్మికులు కీలకపాత్ర పోషిస్తుంటారని, కంపెనీ అభివృద్ధితోపాటు సంక్షేమానికి కూడా సమ ప్రాధాన్యతనిస్తే సింగరేణికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. గతంలో సింగరేణి సంస్థను కష్టాల నుండి కాపాడడానికి కార్మికులు ఎన్నో త్యాగాలు చేశారని, ఇప్పుడు కూడా కంపెనీని అగ్రస్థానంలో నిలపడానికి కార్మికులు తమ వంతు కృషి చేస్తారన్నారు. అయితే కేవలం కంపెనీ ఉత్పత్తిని మాత్రమే దృష్టిలో పెట్టుకోకుండా కార్మిక సంక్షేమానికి కూడా తగిన ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్మికులకు సొంత ఇంటి పథకాన్ని రూపొందించాలని, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెంచాలని, సింగరేణి ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మించాలని ఆయన కోరారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య పలు సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు. సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ మాట్లాడుతూ గుర్తింపు కార్మిక సంఘం ద్వారా వివరించిన సమస్యల పై చర్యలు తీసుకుంటామని, ఆర్థిక పరమైన సమస్యల పై కమిటీలు వేసి చర్యలు తీసుకుంటామన్నారు. హైదరాబాద్ లో సింగరేణి తరపున ఒక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రతిపాదనకు ఛైర్మన్ సానుకూలంగా స్పందించారు. కార్మికులకు సొంత ఇంటి పథకం సాధ్యాసాధ్యాలపై ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు (ఈ అండ్ ఎం), ఎల్.వి. సూర్యనారాయణ (ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు (పి అండ్ పి), ఈడీ(కోల్ మూమెంట్) ఎస్ డి.ఎం.సుభానీ, జీఎం (పర్సనల్) ఐఆర్, పీఎం కవితా నాయుడు, జీఎంలు పాల్గొన్నారు. గుర్తింపు కార్మిక సంఘం అధ్యక్షులు శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ రాజ్ కుమార్ తో పాటు వివిధ ఏరియా నుండి హాజరైన గుర్తింపు కార్మిక సంఘం ప్రతినిధులు అనేక ఉత్పత్తి సంబంధ సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చారు.

### సంస్థ ఛైర్మన్ పని విధానానికి ప్రశంసలు

ఈ సమావేశంలో పాల్గొన్న కార్మిక నాయకులు కొందరు మాట్లాడుతూ.. సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ ఎంతో సాదాసీదాగా కార్మికులతో కలిసిపోయి వారి సమస్యలు తెలుసుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ఛైర్మన్ గా కంటే కార్మిక నాయకునిగా కార్మికుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారన్నారు.. గతంలో కార్మికులు ఛైర్మన్ ని కలవడం అనేది ఎంతో అసాధ్యంగా ఉండేదని, అయితే ఎన్.బలరామ్ ను అందరూ కలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. ఆయన నిర్వహించిన చైతన్య యాత్రలో కార్మికులు నుండి అనేక సలహాలను ఆయన స్వయంగా విన్నారని, వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.

# ఐలు ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 7.** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐలు ఆధ్వర్యంలోమహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు -పరిష్కార మార్గాలు అనే అంశంపై వ్యాసరచన పోటీ

ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో వ్యాసరచన పోటీ మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు -పరిష్కార మార్గాలు అనే అంశంపై నిర్వహించడం జరుగుతుంది ఐలూ జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి తెలిపారు. మహిళల న్యాయవాదులు మహిళా ఉద్యోగులు ఈ అంశంపై వ్యాసాన్ని రాసి ఐలు నాయకులు బోల్లపెల్లి కుమార్, చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, ఎండి నిహాల్ ల కు 10 వ తేది సాయంత్రం 5 గంట ల లోపు అందజేయగలరు వ్యాసరచనలో గెలుపొందిన వారికి పాల్గొన్న వారందరికీ బహుమతులు ఇవ్వబడును ఈ క్రింది ఫోన్ నెంబర్స్ 9848154535 ,9666567321 ,9948781771 అందజేయగలరు సంప్రదించగలరు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ్వ సోమయ్య, తడక మోహన్, పాల్వంచ జగతయ్య, సిస శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## వ్యవసాయ రంగాని దెబ్బతీస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు.

- రుణమాఫీ నూరు శాతం అమలు చేయాలి.
- రైతు ఉద్యమాలకు సంసిద్ధం కావాలి.
- తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్) జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం, జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్..



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 07,** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల వలన వ్యవసాయ రంగం దెబ్బతిని సంక్షోభంలో ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముత్యాల విశ్వనాథం ఆరోపించారు. శుక్రవారం స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో జరిగిన పాల్వంచ మండల రైతు సంఘం ప్రథమ మహాసభ లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తొలుత రైతు సంఘం జెండాను జిల్లా అధ్యక్షుడు చంద్ర నరేంద్ర కుమార్ ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్పొ రేట్ శక్తులు అనుకూలంగా మూడు నల్ల చట్టాలు తీసుకొచ్చి దొడ్డి దారిన అమలు చేయడా నికి ప్రయత్నం చేస్తున్నారని వారు పేర్కొన్నారు. వ్యవసాయ రంగం దెబ్బతింటే అన్ని రంగాలు మీద నష్టాలు జరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వాలు గమనించి స్వామినాథన్ సిఫార్సులు తక్షణమే అమలు చేసి రైతాంగ వ్యవసాయ రంగాన్ని కాపాడాలని కోరారు. వ్యవసాయ రంగం బలంగా ఉంటేనే అన్ని రంగాలు బాగా ఉంటాయని తెలిపారు. పంటలు మద్దతు గ్యారెంటీ చట్టం అమలు చేస్తే తప్ప వ్యవసాయంలో రైతు నిలబడగలుగుతాడని పేర్కొన్నారు. రైతులు తమ సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా శక్తివంతమైన ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు రుణమాఫీ రైతు భరోసా ఇస్తామని రైతులకు ఇచ్చిన హామీని సంపూర్ణంగా అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం లో సాగునీరు ప్రాజెక్ట్ ప్రాధాన్యత కల్పించి పంటలకు సాగునీరు అందించే విధంగా పాలకులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాసభలో వి కే ఎం యు జిల్లా అధ్యక్షుడు వీసంశెట్టి పూర్ణచంద్రరావు, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు, ఇట్టి వెంకట్రావు నిమ్మల రాంబాబు, నరటి రమేష్, వేములపల్లి శ్రీను, డి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు చెన్నయ్య, ప్రజాసంఘాల నాయకులు వేములపల్లి రాజశేఖర్, భూక్యా విజయ, జకరయ్య, వైఎస్ గిరి, రైతు సంఘం నాయకులు కంగర అప్పారావు, బాణోత్ రంజిత్, జరుపుల మోహన్, బాదే చెన్నయ్య,%జ%ఎడవల్లి క్రిష్ణ, భీమా నాయక్, ఆడెపు పెద్ద వెంకట్రామయ్య, ఆంగోత్ బాలాజీ, ఈసం ప్రసాద్లి తదితరులు పాల్గొన్నారు. అనంతరము పాల్వంచ మండలం రైతు సంఘం అధ్యక్షులుగా కంగర అప్పారావు, ప్రధాన కార్యదర్శిగా బాణోత్ రంజిత్ పాటు 10 మంది కార్యవర్గ సభ్యులను మహాసభలో ఎన్నుకన్నారు.

# సెహబాస్ రాహుల్ ...!

- ఆదర్శం కెరీర్ గైడెన్స్.
- పిఓను అభినందించిన సెక్రటరీ.
- అన్నీ ఐటీడీఏల పరిధిలో అమలు చేయాలి.
- ఆదేశాలు జారీచేసిన సెక్రటరీ.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 07,**వినూత్న ఆలోచనలకు పెట్టింది పేరు భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఇటీవల కాలంలో భద్రాచలం ఐటీడీఏ పరిధిలో ఆయన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును రూపకల్పన చేసి అమలు చేస్తున్నారు. గిరిజన విద్యాసంస్థల్లో కెరీర్ గైడెన్స్ సంబంధించి పోస్టర్ల ఏర్పాటు, అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ ప్రోగ్రాం సక్సెస్ ని ఇచ్చింది. విజయవంతంగా అమలవుతోంది. ఈ క్రమంలో ఈ కెరియర్ గైడెన్స్ ప్రోగ్రాం విషయం ట్రైబల్ వెల్ఫేర్ ప్రత్యేక సెక్రటరీ శరత్ దృష్టికి వెళ్ళింది. ఎంతో ప్రయోజనకరమైన ఈ ప్రోగ్రామును ఆయన ఎంతగానో మెచ్చుకున్నారు. ఐటీడీఏ పీవో రాహుల్ పై ప్రశంసల జల్లు కురిపించారు. ఇది అద్భుతమైన ఆలోచనని కితాబుని ఇచ్చారు. అంతేకాదు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల పరిధిలో... భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ రూపొందించిన కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును స్ఫూర్తిగా తీసుకొని అమలు చేయాలని ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది. భద్రాచలం ఐటిడిఏ అమలు చేస్తున్న కెరీర్ గైడెన్స్ రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో అమలు చేయాలని సెక్రటరీ సర్క్యులర్ జారీ చేయడం పిఓ రాహుల్ చర్యలపై ప్రశంసల జల్లు కురుస్తున్నాయి. గిరిజన విద్యా సంస్థల్లో విద్యా ప్రగతికి ఇప్పటికే అనేక విద్యా సంస్కరణలు తీసుకొస్తున్న పీవో రాహుల్ చేపట్టిన మరో సంస్కరణ సత్ఫలితాలు ఇవ్వడంతో అందరూ పిఓ ను అభినందిస్తున్నారు.

## రాత్రిపూట తాళాలు వేసిన ఇల్లులే టార్గెట్

- షాద్ నగర్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ వెల్లడి
- నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- చాకచక్యంగా వ్యవహరించి బంగారాన్ని రికవరీ చేసిన పోలీసులు




**సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 5:**షాద్ నగర్ పట్టణంలోని ప్రశాంత్ నగర్ కాలనీ లో షాద్ నగర్ కు చెందిన శనమోని నరసింహులు ఇంట్లో నగలు చోరీకి గురి అయింది. 20.02.2025 నాడు సమయం 5 గంటలకు ఫిర్యాదారుడు తన సొంత తమ్ముడు వివాహము ఉన్నందున తన సొంత గ్రామము అయినా అంతారం గ్రామం నందిగామ మండలము కి వాళ్ళు ఉంటున్న ఇల్లుకి తాళము వేసి కుటుంబంతో సహ వెళ్ళినారు.అయితే తేదీ: 26.02.2025 నాడు ఉదయం 8 గంటల సమయం లో అదే కాలనీ లో ఉండే విష్ణు మూర్తి అనే వ్యక్తి ఫిర్యాదారుడుకి ఫోన్ చేసి ఫిర్యాదారుడు యొక్క ఇల్లు డోర్ లు ఓపెన్ చేసి ఉన్నాయి అని చెప్పగా ఫిర్యాదారుడు వెంటనే వచ్చి చూడగా మెయిన్ డోర్ తాళము విర్రగొట్టబడి ఉన్నది. మరియు లోపలికి వెళ్ళి చూడగా బీరువా యొక్క తాళము విర్రగొట్టబడి ఉండి బీరువా లో ఉన్నబంగారు వస్తువులు 1) బంగారు పూస్తేల తాడు-3 తులము, 2) బంగారు చైన్ ఒక తులము 3) రెండు చేతి ఉంగరాలు కలిపి ఒక తులము మరియు కొంత నగదు కంపడటం లేదు అని ఫిర్యాదు దారుడు షాద్ నగర్ పోలీసు స్టేషన్ కి వచ్చి తేదీ: 26.02.2025 నాడు ఫిర్యాదు చేయగా సిఆర్ నెంబర్ 212/2025 యు/ఎస్ 331(4), 305 బిఎన్ఎస్ ఆఫ్ షాద్ నగర్ పోలీస్ స్టేషన్ సైబరాబాద్ తేదీ 07.03.2025 విషయంలో కేసు నమోదు చేయడం జరిగింది.కేసు దర్యాప్తు లో భాగంగా తేదీ 05.03.2025 నాడు ఇట్టి కేసును షాద్ నగర్ పోలీసు వారు సాంకేతిక ఆధారంగా కేసును ఛేదించి నిందితులు అయిన ప్రదీప్ సూర్యవంశీ మరియు అమిత్ చౌహాన్ లను అరెస్టు చేసి విచారించగా నిందితులు రాత్రిపూట తాళాలు వేసిన ఇండ్లను చూసి చుట్టుపక్కల ఎవరు లేనిది చూసి అట్టి ఇండ్ల యొక్క తాళము లను విర్రగొట్టి ఇండ్ల లలో నుండి విలువైన వస్తువులు దొంగలించుకొని పారిపోతున్నట్లు ఒప్పుకునారు. నిందితుని వద్ద నుండి షాద్ నగర్ పోలీసులు షాద్ నగర్ కేసుకు సంబంధించిన గోల్డ్ రెండు నల్లపూసల దండ, ఒక జత 1 గ్రాము గోల్డ్ గాజులు, ఒక 1 గ్రాము గోల్డ్ ఉంగరము, ఒక 1 గ్రాము గోల్డ్ చైన్, కొన్ని చిల్లర పైసలు, వెండి మూత నిందితుల వద్ద నుండి స్వాదీన పర్చుకొని నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించనైనదన్ని పోలీస్ వారు తెలిపారు. శంషాబాద్ డిసిపి రాజేశ్ , అడిషనల్ డీసీపీ రామ్ కుమార్,సైబరాబాద్ క్రైమ్ డిసిపి నరసింహ గౌడ్ ఐపీఎస్, మరియు షాద్ నగర్ ఏసిపి సిహెచ్ రంగస్వామి పర్యవేక్షణలో, శ్రీ కె విజయ్ కుమార్ ఇన్స్పెక్టర్, ఎస్ వెంకటేశ్వర్లు డిఐ ఆధ్వర్యంలో కేసు విచారణాదికారి, క్రైమ్ డిఎస్ఐ జి.శివ రెడ్డి మరియు క్రైమ్ టీం పోలీసులు మోహన్, కర్ణాకర్, జాకీర్, రాజు మరియు రఫీ కేసు ను ఛేదించడంలో కీలక పాత్ర పోషించినట్లు ఇన్స్పెక్టర్ తెలిపారు. అదేవిధంగా వారికి తగిన రివార్డ్ లను పై అధికారుల ద్వారా ఇప్పించడం జరుగుతుందన్ని తెలిపారు.

# పనుల సాంక్షన్లు శంకుస్థాపనలు మా వంతు...
# కొబ్బరికాయలు కొట్టుడు, గొప్పలు చెప్పుకునుడు మీ వంతు

- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ను విమర్శించడం అంటే ఆకాశం మీద ఉమ్మేసినట్టే...
- కాంగ్రెస్ నాయకులు నిజాలు మానేసి పూర్తిగా అబద్ధాలతో పరిపాలిస్తున్నారు
- చౌదరిగుడలో రైతు వేదిక బిల్డింగ్ కట్టించింది మేము కాదా... అందులో మీరు మీటింగ్ లు పెట్టుకుంటున్నది నిజం కాదా?
- పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో షాద్ నగర్ నియోజకవర్గం ఎంత అభివృద్ధి చెందిందో ఎన్ని పనులు జరిగాయో ఆధారాలతో సహా చూపిస్తా
- తెలంగాణ ప్రభుత్వం కన్నా ముందు 65 సంవత్సరాలలో తెలంగాణ రాష్ట్రంలో ఎంత అభివృద్ధి జరిగిందో చూపించండి
- పదేళ్ల పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి 5 లక్షల కోట్ల రూపాయలు మాత్రమే అప్పు చేశాడు
- ఆదాయ వనరులు సృష్టించాడు.... రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాడు
- 15 నెలలలో మీ ముఖ్యమంత్రి లక్షన్నర కోట్ల అప్పు చేసింది నిజం కాదా?
- నియోజకవర్గంలో మూడు విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం, ఇది నిజం కాదా?
- కాంగ్రెస్ నాయకులు మాట్లాడే తీరు మార్చుకోండి
- లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు విషయంలో నేనేమీ చేయలేదు అని అంటున్నారు కదా..... మరి మీరు చేయండి అందరికీ సంతోషమే కదా
- గడిచిన 65 సంవత్సరాలలో ఏ పార్టీకైనా ఏ రాజకీయ నాయకునికైనా లక్ష్మీదేవి పల్లి అనే ఊరు కానీ లక్ష్మీదేవి ప్రాజెక్టు విషయం తెలుసా?
- లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు విషయంలో ప్రాజెక్టు కట్టొద్దని అడ్డుపడ్డది కాంగ్రెస్ నాయకులు కాదా?
- లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పూర్తి కాకపోతే ఓట్లు అడగనని నేనెప్పుడైనా అన్నానా అని మీడియా మిత్రులను ప్రశ్నించారు
- మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్
- మేము వేసిన రోడ్లమీదనే తిరుగుతున్నారు... మేము కట్టించిన బిల్డింగ్ లలోనే మీటింగ్లు పెట్టుకుంటున్నారు
- గత ప్రభుత్వాలలో మిగిలిపోయిన పనులను పూర్తి చేయడం ప్రస్తుత ప్రభుత్వం ఒక్క సాంప్రదాయ ఆనవాయితీ
- ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారు... ఏ ఏ నాయకులు నియోజకవర్గానికి ఏం చేశారో వారికి అందరికీ తెలుసు
- బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి




**సి కే న్యూస్ షాద్ నగర్ :మార్చ్ 7:**బీఆర్ఎస్ ప్రభుత్వము రాకముందు గడిచిన 65 సంవత్సరాలలో పరిపాలించిన ప్రభుత్వాలు ఎంతో అభివృద్ధి చేశాయో, పది సంవత్సరాల టిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం ఎంత అభివృద్ధి జరిగిందో, అందులోనూ షాద్ నగర్ నియోజకవర్గం లో ఎన్ని అభివృద్ధి పనులు జరిగాయో వివరాలతో సహా, ఆధారాలతో సహా లెక్క చూపిస్తానని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. నిన్న కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే తో సహా కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పై విమర్శలు గుప్పించిన నేపథ్యంలో శుక్రవారం నాడు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ బీఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ నాయకుల విమర్శలను తిప్పికొట్టి గట్టిగా సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ పనులు శాంక్షన్ చేయించింది మేమే, శంకుస్థాపనలు చేసింది మేమే, కానీ కొబ్బరికాయలు కొట్టి మేమే చేయించామని గొప్పలు చెప్పుకోవడం కాంగ్రెస్ వంతు అని కాంగ్రెస్ నాయకులను విమర్శించారు. కొత్తూరు చౌరస్తా నుండి అన్నారం చౌరస్తా వరకు నాలుగు లైన్ల రోడ్లను శాంక్షన్ చేయించింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా?అలాగే షాద్నగర్ చౌరస్తా నుండి అన్నారం చౌరస్తా వరకు నాలుగు లైన్ల రోడ్డు పనులకు 45 కోట్ల రూపాయలు మంజూరు చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా? అని కాంగ్రెస్ నాయకులను ప్రశ్నించారు. దానికి సంబంధించి జీవో ప్రతిని కూడా మీడియా మిత్రులకు చూయించారు. పాలిటెక్నిక్ కళాశాలకు సంబంధించి జీవో నెంబర్ 35, 2023 ద్వారా కళాశాల నిర్మాణానికి 16 కోట్ల 49 లక్షల నిధులు మంజూరైన విషయం కూడా కాంగ్రెస్ నాయకులకు తెలియదా అంటూ, ప్రస్తుత సీఎం వచ్చి పాలిటెక్నిక్ కాలేజీలు నేనే మంజూరు చేశానని అనడం విడ్డూరంగా ఉందన్నారు. గడిచిన 65 సంవత్సరాలలో షాద్ నగర్ నియోజకవర్గంలో గత పాలకులు రెండు విద్యుత్ సబ్ స్టేషన్లు నిర్మిస్తే, పదేళ్ల బిఆర్ఎస్ పరిపాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం మూడు విద్యుత్ సబ్స్టేషన్లు నిర్మించింది అని తెలిపారు. చౌదర్ గూడా మండలానికి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఏం చేశారు అనే ప్రశ్నకు సమాధానంగా సబ్ స్టేషన్ల నిర్మాణం గురించి, మండలంలోని అన్ని గ్రామాలలో వేసిన సిమెంటు రోడ్డు గురించి, అంతెందుకు నేను కట్టిన రైతు వేదిక భవనంలోనే కదా ప్రస్తుత ప్రభుత్వం మీటింగులు జరుపుకుంటుందని మీడియాకు తెలిపారు. ఇంకా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వమైనా, గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు సంబంధించి ఏమైనా శాంక్షన్ లు జరిగితే ప్రస్తుత ప్రభుత్వం ఆ పనులు పూర్తి చేయడం సాంప్రదాయ ఆనవాయితీ అనీ అన్నారు.మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి చేసిన బీటీ రోడ్డు పనులకు నన్ను ఆహ్వానించినా కూడా నేను వెళ్లలేదని, టెంకాయలు కూడా కొట్టలేదని కాంగ్రెస్ నాయకులు గుర్తుంచుకోవాలని అన్నారు. నేను పూర్తి చేసిన పనుల గురించి చెప్పుకునే అలవాటే నాకు లేదని, అలా గొప్పలు చెప్పుకోవాల్సిన అవసరం కూడా నాకు లేదని, ఇలా తెలియకుండా కాంగ్రెస్ నాయకులు విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ఇక లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు విషయం గురించి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు గురించి తనను విమర్శిస్తున్నారని, లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు పూర్తి కాకుంటే నేను ఓట్లు అడగనని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దానికి కావాలంటే వారు రుజువు చేసుకోవచ్చని, గత పది ఏళ్ల మా బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఐదు రిజర్వాయర్లు పూర్తి చేశామని, లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు రిజర్వాయర్ ఒక్కటే మిగిలిపోయిందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తే ప్రజలందరూ హర్షిస్తారని, ఆ గొప్పతనం కూడా మీకే దక్కుతుందని అన్నారు. లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు విషయంలో గత 65 సంవత్సరాల్లో ఏ నాయకునికి అవగాహన లేదని, అది కేవలం తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత మాజీ ముఖ్యమంత్రి అపర భగీరథునిలా కెసిఆర్ ఆలోచించిందేనని, ఆ ప్రాజెక్టు కొరకై అద్భుతమైన ప్రణాళికను కూడా రూపొందించాడని, శ్రీశైలం బ్యాక్ వాటర్ నుండి పెద్ద కెనాల్ ద్వారా అమ్మపల్లి వరకు నీటిని తీసుకువచ్చి అక్కడినుండి ఒక టన్నెల్ ద్వారా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుకు నీటి సరఫరా చేయాలనుకోవడం, దాని ద్వారా షాద్నగర్ నియోజకవర్గాన్ని కి చెందిన రైతన్నలందరికీ వ్యవసాయ పనుల కోసం నీటిని అందించాలని తపనపడడం ఒక కేసీఆర్ కే దక్కిందని అన్నారు. ఇంకా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వల్లనే చెరువులు కుంటలు అన్నీ జళ కళ తో నిండాయని, భూగర్భ జలాలలో నీటి శాతం పెరిగిందని, మిషన్ భగీరథ నీటి ద్వారా తెలంగాణ రాష్ట్రంలోనే నీటి సమస్య తీరిందని అన్నారు. అలాగే ఈ 15 నెలల పరిపాలన కాలంలో భూగర్భ జలాలు ఆరు మీటర్ల లోపటికి వెళ్లాయని మీడియాకు తెలిపారు. అంతేకాకుండా మిషన్ భగీరథ నీరు సరిగ్గా సరఫరా కావడం లేదని వాపోయారు. గత పది ఏళ్ల బి ఆర్ ఎస్ పరిపాలనలో మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ఐదు లక్షల కోట్ల రూపాయలు మాత్రమే అప్పు చేశాడని, అప్పుకు తగ్గట్టుగానే ఆదాయ వనరులు సమకూర్చాడని, కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆయన చేసిన అప్పులకు మిత్తులు చెల్లించడానికి ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతుందని అంటున్నారని, కెసిఆర్ సృష్టించిన ఆదాయ వనరుల వలన ప్రభుత్వానికి ప్రతి నెల 25 నుంచి 26 వేల కోట్ల రూపాయల ఆదాయం వస్తుందని తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రానికి ఇంత ఆదాయం సమకూర్చిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను పట్టుకొని రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశాడని అనడం కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని, 15 నెలల కాలంలోనే ప్రస్తుత ముఖ్యమంత్రి లక్షన్నర కోట్ల రూపాయల అప్పు చేశాడని, లక్షన్నర కోట్ల రూపాయలకు సంబంధించి ఒక్కటైన ఆదాయ వనరులను చూయించండని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇంకా మీడియా మిత్రులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు మొదటగా 10 టీఎంసీల నీటికి సరిపడా డిజైన్ చేశారని, కానీ అక్కడి పేద రైతులు తమ భూములు పోగొట్టుకోవాల్సి వస్తుందని, అందుకొరకే దానిని తిరిగి 2.80 టీఎంసీల నీరు నిలువ ఉండే విధంగా రీ డిజైన్ చేశామని, శ్రీశైలం బ్యాక్ వాటర్ ద్వారా లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టు వరకు మీరు అందించే విధంగా ప్రయత్నం చేశామని, ఒకవేళ జూరాల నుండి లక్ష్మీదేవి పల్లి ప్రాజెక్టుకు నీరు నింపాలని ప్రయత్నం చేస్తే చాలా ఇబ్బందిగా ఉండేదని, అలాగే చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి గురించి విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ రీ డిజైన్ చేసిన కాంగ్రెస్ నాయకులు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కావడానికి ఎందుకు ప్రయత్నం చేయడం లేదని ఎదురు ప్రశ్న వేశారు.

**మీడియా సమావేశంలో సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు వంకాయల నారాయణరెడ్డి మాట్లాడుతూ**

మార్పు కావాలి మార్పు కావాలి మార్పు కావాలి అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చాలా గొప్ప మార్పులు చేసిందని, తెలంగాణ జాతీయగీతం లో మార్పు చేసిందని, తెలంగాణ తల్లి విగ్రహ విషయంలో మార్పు చేసిందని, తెలంగాణ సచివాలయ గేటు మార్చిందని, తెలంగాణ రాష్ట్రం టిఎస్ నుండి టీజీగా మారిందని, అంతేతప్ప తెలంగాణ రాష్ట్ర ప్రజల నుదుటి రాతలు మాత్రం మారలేదని, ప్రభుత్వం అంటే ప్రజల అభివృద్ధిని కోరుకోవాలని, ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత విమర్శలు చేయడం మానుకోవాలని సలహా ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధికి పని చేయాలని, ఒక ప్రభుత్వం ఇంకొక ప్రభుత్వాన్ని విమర్శిస్తే నాయకులను వ్యక్తిగతంగా విమర్శించడం, వారిని వ్యక్తిగతంగా కించపరచడం ఇంతవరకు సమంజసమో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రాజా వరప్రసాద్, మండల పార్టీ అధ్యక్షులు మెండే కృష్ణయ్య, మున్సిపల్ మాజీ చైర్మన్ కొందుటి నరేందర్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎం ఎస్ నటరాజన్,లక్ష్మణ్ నాయక్, మురళీధర్ రెడ్డి, మన్నె నారాయణ, చీపిరి రవి యాదవ్, మాజీ కౌన్సిలర్లు కానుగు అంతయ్య, జూపల్లి శంకర్, బచ్చలి నరసింహ, మాజీ ఎంపిటిసి భీష్వరామకృష్ణ, చేగూరి విట్టల్ , నందిగామ సిగ్నల్ విండో చైర్మన్ అశోక్, ఎమ్మే సత్యనారాయణ, పుత్తూరు మండల పార్టీ మాజీ ప్రెసిడెంట్ యాదయ్య, మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ గౌడ్, కొందుర్గు మండల పార్టీ మాజీ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి లతోపాటు పట్టణ టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిగొండ మండలంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి విస్తృత పర్యటన



**సి కె న్యూస్ ప్రతినిధి :**ముదిగొండ మండలంలోని పలు గ్రామాల్లో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రెడ్డి విస్తృతంగా పర్యటించారు.

మందరపు శ్రీనివాసరావు, జూలకంటి సంజీవరెడ్డి నివాసాలకుకాంగ్రెస్ ముదిగొండ మండల నాయకులు దేవరపల్లి అనంతరెడ్డి.. తదితరులతో కలిసి వెళ్లి తేనీటి విందు స్వీకరించారు. మేడేపల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ సతీమణి ఇటీవల చనిపోగా.. వారి నివాసానికి వెళ్లి.. ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అండగా ఉంటామని అభయమిచ్చారు.

వెంకటాపురం గ్రామంలో..: రావూరి వెంకటేశ్వర్లు, కట్ల రంగమ్మల కుటుంబాలను పరామర్శించి.. ధైర్యం చెప్పారు.

ఈ కార్యక్రమాల్లో..: కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, నాయకులు మందరపు శ్రీను, వాకదాని కన్నయ్య, బ్రహ్మారెడ్డి, జూలకంటి సంజీవరెడ్డి, వెంకటేశ్వర్లు, వట్టికూడు సైదులు, సయ్యద్ రఫీ, కొమ్ము ఉపేందర్, తోటపల్లి ఉదయ్, కందుల రంగారవు, రాజు, తాళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# జమలాపురం దేవస్థానం సన్నిధిలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రెడ్డి

### రాష్ట్ర మంత్రి తుమ్మల తో కలిసి వేంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు


**సి కె న్యూస్ ప్రతినిధి:**ఎర్రుపాలెం ప్రఖ్యాత జమలాపురంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శిఖర ప్రతిష్ఠ వేడుకకు ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి శుక్రవారం హాజరయ్యారు. రాష్ట్రం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి స్వామివారి ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ లతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

ఈ కార్యక్రమంలోభద్రాద్రి దేవస్థానం మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఓటమి ఎరుగని హ్యాట్రిక్ టైగర్ భారత మహిళా శిరోమణి కొల్లు పద్మ







**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చి 07,**జననం నీవే గమనం నీవే సృష్టివి నీవే కర్తవు నీవే కర్మవు నీవే ఈ జగమంతా నీవే మహిళ సోదరీమణుల కు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు. నేడు మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా హైదరాబాద్ ఇంటర్నేషనల్ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో భారత మహిళా శిరోమణి అవార్డు కి ఎంపిక చేశారు మహిళలకే మణిరత్నం ఆమెకు ఆమె సాటి ఆమెకు ఎవరు లేరు పోటీ ఒక బార్య గా ఒక తల్లి గా ఒక అత్త గా ఒక నానమ్మ గా అన్ని పాత్రలకు న్యాయం చేస్తూ ప్రజాప్రతినిధిగా ప్రజలకు న్యాయం చేస్తూ పొలిటికల్ గా రాజకీయంలో అందరి మన్ననలు పొందుతున్న కొల్లు పద్మ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు ఎంపీటీసీల సంఘం శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసి ఎవరికి ఏ కష్టం వచ్చినా అక్కడ ఆమె ఉంటుంది అన్న దాంట్లో అతిశయోక్తి లేదు అమ్మ లాగ ప్రతి ఒక్కరి ఆకలి బాదను తీరుస్తూ అక్కలా తోడు నీడగా ఉంటుంది, బిడ్డ లా ఆదరించి అక్కున చేర్చుకుంటది, మా ఇంటికి వస్తే ఏమి తెస్తావు మీ ఇంటికి వస్తే ఏమి ఇస్తావు అనే ఈరోజుల్లో ఏ స్వార్థం లేకుండా ఏమి ఆశించకుండా సోషల్ సర్వీస్ చేయడంలో ఆమెకు ఆమె సాటి ఆమెకు ఎవరు లేరు పోటీ ఆమెతో పాటు సేవ చేసే దాంట్లో ఆమె భర్త కొండలరావు పిల్లలు సంపత్ కుమార్ సంతోష్ కుమార్ కోడల్లు పావని నాగమణి లు కూడా తోడుంటారు 25 సంవత్సరాల రాజకీయ చరిత్రలో ఎన్ని ఆటు పోట్లు ఎదురైనా వాటిని అధిగమించి ముందుకు సాగుతోంది ఎటువంటి రిమార్క్ లేకుండా ప్రతి ఒక్క నాయకుడితో షబాస్ అనిపించుకొని మహిళలకు ఆదర్శంగా నిలిచిన టైగర్ మహీళా శిరోమణి ఎన్నో అవార్డులను సొంతం చేసుకున్న డైనమిక్ లీడర్ ఎదిగిన కొద్దీ ఒదిగి ఉండాలి అన్నట్లుగా ఉంటుంది ప్రతి ఒక్కరితో గౌరవంగా అక్కా, చెల్లి, బిడ్డ,అని పిలిచే విధంగా కట్టు బొట్టు సాంప్రదాయ పద్ధతిలో హుందాతనం ఉట్టి పడేలా ఉంటుంది ఏ పండుగ వచ్చినా అది హిందువులదైన, ముస్లింలదైన, క్రిస్టియన్లదైన, ఏదైనా పేదవారికి ఉన్నంతలో సాయం చేసే గొప్ప మనసు ఉన్న ఆమెకు మహిళా దినోత్సవం సందర్భంగా హాట్సాఫ్ చెబుతూ ఆమె చేసిన సేవలకు గుర్తింపుగా ఎన్నో అవార్డులను అందుకున్నారు వాటిలో కొన్ని 2017 లో అప్పుడు ఎంపీగా ఉన్న మన పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్న చేతులమీద స్త్రీశక్తి అవార్డును అందుకున్నారు. కలెక్టర్ల, మంత్రి , ఎమ్మెల్యేల చేతులమీద
హరితమిత్ర అవార్డు, ఇంటర్నేషనల్ మహాత్మాగాంధీ అవార్డు, మథర్ థెరిస్సా అవార్డు, సావిత్రి బాయి పూలే అవార్డు, సేవ రత్న అవార్డు, ఉత్తమ ఎంపీటీసీ అవార్డు, వీర నారి అవార్డు, ఇలా ఎన్నో అవార్డులను
సొంతం చేసుకున్న ఘనత ఆమెది. అవార్డు గ్రహీత కొల్లు పద్మ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం నాకు చాలా సంతోషంగా ఉంది ఒక మహిళగా బయటికి వచ్చి పరిస్థితి ఏదయినా ఎదురీది ఇలాంటివి సాధించాలంటే కుటుంబం వాళ్ళ తోడు లేకుండా సాధించలేము కాబట్టి ఒక మహిళ గొప్ప కాదు ఒక పురుషుడు గొప్ప కాదు ఇద్దరు ఒకటిగా ఉంటేనే భవిష్యత్తులో కూడా ఇంకా ఎన్నో సాధించవచ్చు నాకు వచ్చిన ఈ అవార్డులు అన్నీ నన్ను గెలిపిస్తున్న నా ప్రజలకే అంకితం అని నాతోటి మహిళలు అందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.

## తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



**సి కె న్యూస్ ప్రతినిధి:**తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ డిపార్ట్మెంట్ లలో ఉన్న మహిళ ఉద్యోగులకు 8న రెండవ శనివరం శేలవు దినము అయినందువలన అందరికీ అనువుగా ముందస్తుగా మార్చ్7 వతేది నాడు సాయంత్రం చీఫ్ ఇంజనీర్, ఇరిగేషన్ కార్యాలయంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు మహిళలకు ఆటలపోటీలు జరిపి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో
మహిళా ప్రధాన కార్యదర్శి యమ్. గౌతమీ శిల్పా
జిల్లా అధ్యక్షురాలు. వెంకటరమణ
తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా.
జిల్లా అధ్యక్షులు
పెద్దబోయిన నాగరాజు. జిల్లా ట్రెజరర్ శ్రీరామ్ నవీన్ కుమార్ ప్రవీణ్ పాప లక్ష్మి,సరస్వతి, లలిత, కార్యవర్గ సబ్యులు పాల్గొన్నారు

## వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం / పాలేరు :-**వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం నాడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిగారు మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళు న్నామన్నారు.అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది.ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం.ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం.పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోంది.ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**సికె న్యూస్ ప్రతినిధి ఎర్రుపాలెం:**శుక్రవారం ఎర్రుపాలెం మండలం జమలాపురం క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో నూతనంగా నిర్మించిన వకుళ మాత కళ్యాణ మండపంలో స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని, పట్టు వస్త్రాలు సమర్పించిన రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు. ఈ కళ్యాణ మహోత్సవంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు.

# చేపట్టిన అభివృద్ధి పనులను వానాకాలం లోపు పూర్తి చేయాలి....



**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**

**సికె న్యూస్ ప్రతినిధిఖమ్మం, మార్చి -07:**
చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులను వానాకాలం లోపు పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.
శుక్రవారం మంత్రి ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల, బారుగూడెంలలో పర్యటించారు.
ఆరెంపుల గ్రామంలో కోటి 76 లక్షల రూపాయలతో చేపట్టిన అరెంపుల సబ్ స్టేషన్ నుండి ముత్తగూడెం, శ్రీనగర్ కాలనీ రోడ్డు వయా నల్లచెరువు బీటీరోడ్డు నిర్మాణ పనులకు, బారుగూడెంలో 30 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, బారుగూడెం నుంచి పోన్నెకల్ – ఆరెంపుల రోడ్డు వరకు 72 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం మంజూరు చేసి ప్రారంభించిన పనులను రాబోయే వానాకాలం లోపు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. గ్రామాలలో చేపట్టిన పనులు నాణ్యతతో ఉండాలని అన్నారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా చిత్తశుద్ధితో ప్రజలకు ఇచ్చిన కొన్ని హామీలను అమలు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కష్టాలు తెలుసుకుని వాటిని తీర్చేందుకు పనిచేస్తుందని అన్నారు. బారుగూడెం గ్రామానికి కోటి 75 లక్షల వరకు అభివృద్ధి పనులు చేపట్టామని, పాఠశాల అభివృద్ధి, త్రాగునీటి ట్యాంక్ నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేశామని అన్నారు.
రైతులకు రుణమాఫీ, రైతు భరోసా పథకం, సన్న వడ్లకు బోనస్ అమలు చేశామని, ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు. ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ క్రమ పద్ధతిన ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని మంత్రి అన్నారు .
అనంతరం మంత్రి (16) మంది డబల్ బెడ్రూం లబ్ధిదారులకు పట్టాలు అందజేశారు.
ఈ కార్యక్రమంలో ఆర్డీఓ నరసింహారావు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ నేత లింగ వెంకటనారాయణకు మాతృవియోగం

**- నివాళులర్పించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం రూరల్:** పల్లెగూడెం గ్రామానికి చెందిన సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు లింగ వెంకటనారాయణ కు శుక్రవారం మాతృవియోగం జరిగింది. ఆయన తల్లి లింగ మల్లమ్మ (85) గుండెపోటుతో మృతి చెందింది. ఆమె మృత దేహాన్ని సందర్శించి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు.

# అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన....

- **రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
- **రాబోయే 10 రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత పంపిణి పూర్తి**
- **మార్చి నెలాఖరు నాటికి అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తాం**
- **కూసుమంచి మండలంలో పర్యటించి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ, పలు రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి**

**సికె న్యూస్ ప్రతినిధి కూసుమంచి, మార్చి- 07:**అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతతో ఇందిరమ్మ పాలన కొనసాగిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు
శుక్రవారం మంత్రి కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందుగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి కూసుమంచి మండలానికి చెందిన (27) మందికి, తిరుమలాయ పాలెం మండలానికి చెందిన (52) మందికి కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో పేదవాడి ప్రభుత్వం రావాలని, ఇందిరమ్మ రాజ్యం పాలన కావాలని, అందరి దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి సరిగ్గా 15 నెలలు పూర్తయిందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను సాధ్యమైనంత మేరకు కొన్ని పూర్తి చేశామని అన్నారు.
ప్రతి మండలంలోని ఒక గ్రామంలో పైలట్ ప్రాజెక్టు క్రింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రాబోయే 10 రోజులలో ఇందిరమ్మ మొదటి విడత పంపిణి పూర్తి చేస్తామని అన్నారు. మార్చి నెలాఖరు నాటికి అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తామని మంత్రి తెలిపారు.
మహిళలకు భరోసా కల్పించే విధంగా ప్రజా ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు. మహిళలకు ప్రయోజనం చేకూర్చేలా ఆర్టీసీ బస్సులలో



ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి అనేక పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు.
రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేని కారణంగా తులం బంగారం కొద్దిగా సమయం పడుతుందని, అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యత కల్పిస్తు పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేస్తూ, రైతులకు, మహిళలకు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల కాలంలోనే దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 55 వేల 562 ఉద్యోగాలు ఇచ్చామని అన్నారు.
పేదలకు మంచి జరిగే కార్యక్రమాలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో దేవుని దయతో ఇచ్చిన ప్రతి హామీ ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు.
అనంతరం కూసుమంచి మండలం తుర్కగూడెం లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు 20 లక్షలతో, కేశవపురం గ్రామంలో 10 లక్షలతో, గోపాలరావు పేట (జీళ్ల చెరువు జి.పి)లో ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులు 10.4 లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, జెడ్పీపి నిధులు 9 లక్షలతో చేపట్టిన సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ హేమలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సీతారాములు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ వేడుకలో పాల్గొన్న దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :** రంజాన్ మాసం సందర్భంగా 60వ డివిజన్ రామన్నపేటలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఇబ్రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ వేడుకకు తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి హాజరయ్యారు. ముస్లిం సోదరులకు ముందస్తు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి అక్కడ ఏర్పాటు చేసిన విందు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# మహిళలు ముందడుగుతోనే సమానత్వం సాధికారత

## బిడాక్టర్ స్వర్ణ కుమారి , ఏవో తారా దేవి సి కె న్యూస్ డైరెక్టర్ లక్ష్మీ







మహిళల ముందడుగుతూనే సమాజంలో మహిళలకు సమానత్వంతో పాటు వారి సాధికారత మవుతుందని ప్రముఖ స్త్రీ , ప్ర సూతి వైద్య నిపుణురాలు స్వర్ణ కుమారి , కామేపల్లి అగ్రికల్చర్ ఏవో తారా దేవి అన్నారు శుక్రవారం స్థానిక హెూటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాలులో వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా" రాజ్యాంగం బి బహుజన మహిళలు సాధికారత" అంశంపై జరిగిన సదస్సులో ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. తొలుత ఏవో తారా దేవి మాట్లాడుతూ మహిళలు అటే చిన్న చూపుగా భావించే సమాజంలో మనం అధైర్య పడకుండా ముందుకు సాగాలని సూచించారు. స్త్రీల ఉన్నతితోనే సమాజం కూడా ఎదుగుతుందన్నారు. మనం నిర్ణయించుకున్న బాటలో మన ముందుకు సాగినప్పుడే మనకు సమానత్వం , సాధికారత లభ్యమవుతుందన్నారు. డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ ఎలాంటి కష్టానికి నష్టానికి కుంగిపోకుండా ముందుకు సాగాలని ,

మహిళలలో అత్యధిక సంఖ్యలో బడుగు బలహీన వర్గాల వారు అభివృద్ధికి అభివృద్ధికి నోచుకోలేక పోతున్నారని , వీరు చదువు , ఆరోగ్యాలపై ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. నేడు యుక్త వయసు నుండి ప్రౌఢ వయసు వరకు ఒక వైరస్ కారణంగా గర్భాశయ క్యాన్సర్ వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీని నివారణకు మహిళలు టీకాలు వేసుకోవాలని కోరారు. మహిళలు లేని సమాజం ఉండదని , మహిళల వల్లనే ఆ సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కనుక మహిళలు ధైర్యంతో ముందు అడుగులు వేయాలని తద్వారా సమాజంలో వారికి సమానత్వం , సాధికారత సిద్ధిస్తుంది అన్నారు. సి కె న్యూస్ డైరెక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ పురుషులకు ధీటుగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పిల్లలకు మొదటి గురువు తల్లియే అని అటు ఇంట ఇటు సమాజంలో ను తమకు ఎవరు సాటి లేరని తల్లిగా, భార్య గా,బిడ్డగా ప్రతి పాత్రలోను విజయాలను సాగిస్తున్నారని తెలిపారు

మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం వీర నారీ మనుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్ర బాయి అధ్యక్షత వహించి , మాట్లాడుతూ మహిళల సమగ్ర అభివృద్ధికి పాటుపడిన సావిత్రిబాయి పూలే రమాబాయి , పెళ్లి లలిత వంటి వీరనారీమణుల వారి స్ఫూర్తితో వారి ఆశ య సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత వీరానారీమణుల చిత్రపటాలకు పూల మాలలు వేసి , నివాళులు అర్పించారు. అనంతరం లంబాడీ హక్కుల పోరాట స మితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు త్రివేణి ప్ర బానోతు బద్రు నాయక్ ను మహిళలు ఘనంగా సన్మానించారు. సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు బాణోతు త్రివేణి ప్రసంగించ గా కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జ్యోతి , కార్యదర్శి స్పందన , సహాయ కార్యదర్శి విజయ , అధికార ప్రతినిధి ఝూన్సీ , జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మి , సలహాదారులు లక్ష్మి , గాయకుడు ,రచయిత ఫక్రుద్దీన్ , గాయకుడు పెద్దపాక విజయ్ , ఝూన్సీ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల నాయకులు జి. రవీందర్ , బానోతు వీరన్న , పెద్దపాక నాగభూషణం , నాగరాజు, రమేష్ , గౌరవ సలహాదారులు శ్రీదేవి , పి. రవి , భవాని , శ్రీదేవి , సరోజిని ,రమ్య , కృష్ణవేణి తదితరులు పాల్గొన గా ముఖ్య అతిథులు డా. స్వర్ణ కుమారి , తార దేవి తో పాటు ఇతర మహిళలను కూడా ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి , మహిళ దినోత్సవ శు భాకాంక్షలు ప్రకటించారు.















